నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 16-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:109 పేజీలు:6 వెల: రూ.1/-

వారిపై సానుభూతి కూడా లేదా? స్మృతి ఇరానీకి ఎమ్మెల్సీ కవిత కౌంటర్

హైదరాబాద్, డిసెంబర్ 15: మహిళా ఉద్యోగుల నెలసరి దినాలు వేతనంతో కూడిన సెలవుగా ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరేకించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అసహనం వ్యక్తం చేశారు.. ఓ మహిళగా ఆమె అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. స్వయంగా కేంద్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రే రాజ్యసభ సాక్షిగా రుతుక్రమ పోరాటాలను కొట్టిపారేయడం నిరుత్సాహం కలిగించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.'రుతుక్రమం అంగ వైకల్యం కాదని, ఆ సమయంలో వేతనంతో కూడిన సెలవు అక్కర్లేదంటూ, కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ జీ కొట్టిపారేయడం విచారం కలిగించింది. ఒక మహిళగా అటువంటి అజ్ఞానాన్ని చూడటం భయంకరంగా అనిపిస్తోంది. నెలసరి మనకున్న ఎంపిక కాదు. అదొక సహజమైన జీవ ప్రక్రియ అని గుర్తించాలి. వేతనంతో కూడిన సెలవు అక్కర్లేదని తిరస్కరించడమంటే అసంఖ్యాకమైన స్త్రీలు అనుభవించే నిజమైన బాధను విస్మరించినట్టే. మహిళలు ఎదుర్కొంటున్న వాస్తవికమైన సవాళ్ల పట్ల సానుభూతి చూపకపోవడం ఒక మహిళగా విస్తుగొల్పుతోంది. విధాన రూపకల్పనకు, వాస్తవికతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన సమయం ఇది' అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు కవిత .

నా కోసం ట్రాఫిక్ ఆపొద్దు : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 15:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కోసం, తన కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను ఆపొద్దని, వాహనదారులకు ఇబ్బంది కలిగించొద్దని పోలీసులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.. ప్రజలతో పాటే తన కాన్వాయ్ ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండానే తన కాన్వాయ్‌ను తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

మిషన్ భగీరథ కార్యకలాపాలపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 15:మిషన్ భగీరథ కార్యకలాపాలపై మంత్రి సీతక్క సమీక్ష వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు పర్యవేక్షించాలని సూచించారు. మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాలపై చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క శుక్రవారం సమావేశమయ్యారు.

వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.

మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాలపై చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క శుక్రవారం సమావేశమయ్యారు. దాదాపు 3 గంటల పాటు సమగ్రంగా ఈ సమీక్షాసమావేశం జరిగింది. మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాల గురించి ఆ శాఖ ముఖ్యకార్యదర్శి స్మితా సభర్వాల్ మంత్రికి సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా రిజర్వాయర్లు, నదులు తదితర నీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు మంత్రి సీతక్క సూచించారు. రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గినప్పుడల్లా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని.. ఇరిగేషన్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మేడారం జాతరపై త్వరలోనే లైన్ డిపార్ట్‌మెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మాజీ మంత్రి పుష్పలీల అభినందనలు



హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లు బట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ మంత్రి కే.పుష్పలీల శాసనసభ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పుష్పలీల మాట్లాడుతూ నేడు శాసన సభ కలకలలాడుతూ ఇందిరమ్మ రాజ్యాన్ని తలపిస్తునదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పతకాలను అమలుచేసి తీరుతామని,ఇప్పటికే2 పతకాలు అమలులోకి వచ్చాయని మరో రెండు రోజుల్లో మరో రెండు పతకాలు అమలులొకి రానున్నాయని, 100 రోజుల్లో మొత్తం పతకాలు అమలు చేసి ప్రజల అభిస్తాన్ని చూరగోనగలమన్న ఆశాబావాన్ని పుష్పలీల వ్యక్తం చేసారు.

అనంతరామయ్యను శాలువాతో సత్కరించిన ఆర్మూర్ బిఏఎస్ఎఫ్

ఖమ్మం, డిసెంబర్ 15 (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం చిన్నగోవతి గ్రామ రైతుకోయిన్ని అనంతరామయ్య తన యొక్క రెండు ఎకరాల భూమిలో ఆర్మూర్ బిఏఎస్ఎఫ్ అను మిర్చి విత్తనాన్ని వేయగా వేపుగా పెరిగి చాలా దగ్గర కాపు రావటంతో విత్తన కంపెనీ వారు మండల రైతులకు సుమారుగా ఒక 200 మంది రైతులకు చూపించి మంచి దిగుబడి వస్తుందని తెగుళ్ళను సైతం తట్టుకోగలదని రైతులకు సూచించారు. చెట్టు నిండా కాయతో పూత పిందెతో మంచి దిగుబడితో రావడం జరుగుతుందని ఆ యొక్క రైతు కోయిన్ని అనంత రామయ్యను ఆర్మూర్ బిఏఎస్ఎఫ్ కంపెనీ వారు శాలువాతో సత్కరించి గిఫ్టును ప్రధానం చేశారు. కంపెనీ వారు పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

కడెం ప్రాజెక్టులో పడి మత్స్యకారుడు మృతి..

ఆదిలాబాద్, డిసెంబర్ 15:నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు రిజర్వాయర్ లో సాయంత్రంచేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాజెక్టులో పడి ఒక మత్స్యకారుడు మృతి చెందాడు. మృతుడు మండల కేంద్రానికి చెందిన నాగుల నరసింహ (45) అని గ్రామస్తులు గుర్తించారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి వుంది.

నేటి కందం- నేటికి అందం

జ్ఞానిగ-పలు వస్తువులను
పూనికతో సేకరించి మ్యూజియము నిడన్
ధీనిధి సాలార్జంగును
మానసమున దలచుకొనెద మననీయునిగాన్

(16-12-1951 హైదరాబాద్ లో సాలార్జంగ్ మ్యూజియం ప్రారంభించబడిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

సామాజిక న్యాయ సాధనకు అసెంబ్లీ సాక్షీభూతమవ్వాలి..

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సత్కరించిన బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ శాసన సభకు మూడవ సభాపతిగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ గారిని బీసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తమ కేంద్ర కమిటీ సభ్యులతో హైదరాబాదులోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు.. విద్య ఉద్యోగ పారిశ్రామిక రాజకీయ రంగాలలో పేద అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న పలు సవాళ్ళను ఈ సందర్భంగా దాసు సురేష్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.. సామాజిక సమస్యల పరిష్కారాలకు అసెంబ్లీ సాక్షీభూతం అవ్వాలని, అసెంబ్లీ వేదికగా అట్టడుగు వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడానికి వెల్లువయ్యే చర్చలలో పూర్తిస్థాయిలో సహకరించవలసిందిగా స్పీకర్ ను దాసు సురేష్ విజ్ఞప్తి చేశారు..తదనంతరం దాసు సురేష్ మీడియా తో మాట్లాడుతూ మారుమూల ప్రాంతం ,కడు పేదరికం నుండి స్వశక్తితో రాజకీయంగా ఎదిగి నేడు తెలంగాణ సభాపతిగా గడ్డం ప్రసాద్ కుమార్ గారు నియమితులవడం అట్టడుగు బలహీన వర్గాల నాయకత్వానికి స్ఫూర్తిదాయకమన్నారు.. పేదల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, విద్య, రాజ్యాధికారం పై అవగాహన ఉన్న వ్యక్తిగా అసెంబ్లీలో చర్చకు వచ్చే అట్టడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల స్పీకర్ సానుకూలంగా వ్యవహరించడంతోపాటు అట్టి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తారన్న సంపూర్ణ విశ్వాసం తమకున్నదని దాసు సురేష్ మీడియా తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మహిళా యువజన కన్వీనర్ ప్రవంతి , పెండెం ఉపేందర్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

భవిష్యత్తు మనదే.. కార్యకర్తలు ధైర్యంగా

ప్రజా సమస్యలపై పోరాడాలి : బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, డిసెంబర్ 15: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనరంజకంగా పాలన సాగించినప్పటికీ కొద్ది తేడాతో ఓడిపోయామని, ప్రజా క్షేత్రంలోకి వెళ్లి స్థానిక సంస్థలు, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతూ ముందుకు సాగుదామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని రామడుగు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన వినోద్ కుమార్ హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి గల కారణాలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పాలనలో జరిగిన చిన్న చిన్న లోపాలతోనే పార్టీ ఓటమిని చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. లోపాలను సరిచేసుకొని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

కేసీఆర్ పాలనలో దేశంలోనే రాష్ట్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, ఆదాయ వనరులను మెరుగుపరచుకోవడంలో దేశంలోనే రాష్ట్రం రెండో స్థానంలో ఉందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడుదామన్నారు.

నిరుద్యోగానికి వ్యతిరేకంగా.. పకోడీలు వేస్తూ ప్రతిపక్ష ఎమ్మెల్యేల నిరసన

ముంబై, డిసెంబర్ 15: నిరుద్యోగ సమస్యకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వినూత్నంగా నిరసన తెలిపారు. అసెంబ్లీ బయట పకోడీలు వేస్తూ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఉద్యోగాల కోసం ప్రకటనలు జారీ చేస్తున్నప్పటికీ ఖాళీలను భర్తీ చేయడంలేదని విమర్శించారు. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శివసేన (యుబీటీ), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) శరద్ పవార్ వర్గం, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి శాసనసభ్యులు శుక్రవారం విధాన భవన్ వద్ద నిరసన చేపట్టారు. నిరుద్యోగం, పరీక్షా పేపర్ లీక్ సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కాగా, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు అంబాదాస్ దాన్వే, ఎమ్మెల్యేలు సతేజ్ పాటిల్, సచిన్ అహిర్ తదితరులు ఈ సందర్భంగా పకోడీలు వేస్తూ నిరసన తెలిపారు. ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువత పకోడీలు అమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, పరీక్ష పేపర్ లీకేజీలు ప్రధాని మోదీ హామీ లని దాన్వే ఎద్దేవా చేశారు. నిరుద్యోగ సమస్య వల్ల మహారాష్ట్రలో ప్రతి రోజు ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లోక్‌సభకు అందజేసిన జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీ ఆర్బీ) గణాంకాల ద్వారా తెలుస్తున్న దని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్యపై తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ధర్నాచౌక్‌లో ఎవరైనా ఆందోళనలు చేయొచ్చు..

హైదరాబాద్, డిసెంబర్ 15:ధర్నా చౌక్ ని యధావిధిగా కొనసాగించేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్త శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇవాళ ధర్నా చౌక్ ని ఆయన పరిశీలించారు. ధర్నాచౌక్ పైన డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం కొనసాగింది.

ఈ మీటింగ్ తర్వాత హైదరాబాద్ సీపీ మాట్లాడుతూ.. ధర్నా చౌక్ లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ధర్నా చౌక్ లో ఎవరైనా ఆందోళనలు చేపట్టవచ్చు.. ధర్నాలు నడుస్తున్న సమయంలో రోడ్లను మూసివేసే ప్రసక్తి లేదు అని సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

భద్రతా వలయంలోకి భారత పార్లమెంట్ భవనం

న్యూ డిల్లీ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. మొన్న జరిగిన భద్రతా ఉల్లంఘన ఘటనతో కేంద్ర బలగాలు అలర్ట్ అయ్యారు. ఈ మేరకు పార్లమెంట్ ఆవరణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఢిల్లీలోని భారత పార్లమెంట్‌లో భారీ భద్రతాలోపం బయటపడిన విషయం తెలిసిందే. బుధవారం శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జీరో అవర్‌లో ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ లోకి ప్రవేశించి హంగామా సృష్టించారు.

కలర్ స్మోక్ వదిలి ఎంపీలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటనతో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది.ఇందులో భాగంగానే పార్లమెంట్ ప్రాంగణంలో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నారు. మళ్లీ ఎవరూ ఇలాంటి భద్రతా ఉల్లంఘనలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. భవనం చుట్టు భద్రతా సిబ్బంది దేగ కళ్లతో పహారా కాస్తున్నారు. అక్కడికి వస్తున్న వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పార్లమెంట్ భవనం ఎంట్రీ పాయింట్ వద్ద పోలీసుల భద్రత విధుల్లో ఉన్న వీడియో ఏఎన్ఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది.

పార్లమెంట్‌లో భద్రతాలోపంపై వరుసగా రెండో రోజూ విపక్షాల ఆందోళన

-ఉభయసభలు సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పార్లమెంట్‌లో భద్రతాలోపంపై వరుసగా రెండో రోజూ ఉభయసభలు వాయిదాపడ్డాయి. ఉదయం పార్లమెంట్ ప్రారంభం కాగానే ఇటు లోక్‌సభ, అటు రాజ్యసభ రెండింటిలో విపక్ష ఎంపీల ఆందోళన మొదలైంది.

పార్లమెంట్‌లో కలర్ స్మోక్ ఘటనపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ఆ అంశం కోర్టులో ఉన్నదని, దానిపై చర్చకు పట్టుబట్టడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.స్పీకర్ ఓం బిర్లా ఇచ్చిన ఆదేశాలనే తమ ప్రభుత్వం పాటిస్తున్నదని మంత్రి తెలియజేశారు.

అయినా విపక్షల ఎంపీలు వినిపించుకోకపోవడంతో పార్లమెంట్ ఉభయసభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. మధ్యాహ్నం రెండు గంటలకు సభలు ప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో ఉభయసభలు సోమవారానికి వాయిదాపడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభం కానున్నాయి.

ఉక్రెయిన్‌లో ఘాతుకం.. కౌన్సిల్ మీటింగ్‌లో గ్రెనేడ్‌లతో దాడి.. ఒకరు మృతి, 26 మందికి గాయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: ఉక్రెయిన్‌లో మరో ఘాతుకం చోటుచేసుకుంది. ఓ విలేజ్ కౌన్సిల్ మీటింగ్‌లో కౌన్సిల్ సభ్యుడు గ్రెనేడ్‌లతో దాడి చేశాడు. ఈ ఘటనలో ఒకరు దుర్మరణం పాలయ్యారు.

మరో 26 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది.

విలేజ్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల మధ్య వాడివేడి చర్చ జరుగుతుండగా ఓ సభ్యుడు లేచి తన జేబులోంచి గ్రెనేడ్‌లు తీసి సాటి సభ్యులపైకి విసిరాడు. కౌన్సిల్‌లోని మిగతా సభ్యులకు ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే ఘోరం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను అక్కడి పోలీసులు టెలిగ్రామ్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

దారుణం.. రూ.5వేలు ఇవ్వనందుకు తల్లిని హత్య చేసిన కొడుకు

లక్నో, డిసెంబర్ 15: రూ.5,000 ఇచ్చేందుకు తల్లి నిరాకరించడంతో ఆమె గొంతునొక్కి కొడుకు హత్య చేశాడు. ఆ తర్వాత ట్రావెల్ బ్యాగ్‌లో మృతదేహాన్ని ఉంచి నదిలో పడేసేందుకు ప్రయత్నించాడు. అనుమానించిన స్థానికులు పోలీసులను అలెర్ట్ చేయడంతో దొరికిపోయాడు. బీహార్‌కు చెందిన హిమాన్షు హర్యానాలోని హిసార్‌లో పనిచేస్తున్నాడు. ఐఐటీకి ప్రిపేర్ అవుతున్న అతడి వద్దనే తల్లి ప్రతిమా దేవి ఉంటున్నది. తనకు రూ.5,000 ఇవ్వాలని తల్లిని హిమాన్షు అడిగాడు. ఆమె నిరాకరించడంతో ఆగ్రహించాడు. ఈ నేపథ్యంలో జరిగిన ఘర్షణలో గొంతు నొక్కి తల్లి ప్రతిమా దేవిని హత్య చేశాడు.

కాగా, తల్లిని హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని పడేసేందుకు కుమారుడు హిమాన్షు ప్రయత్నించాడు. ట్రావెల్ బ్యాగ్‌లో ఆమె మృతదేహాన్ని కుక్కాడు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు దానితో ప్రయాణించాడు. తల్లి మృతదేహం ఉన్న ట్రావెల్ బ్యాగ్‌ను త్రివేణి సంగమం వద్ద నదిలో పడేసేందుకు ప్రయత్నించాడు.

మరోవైపు త్రివేణి సంగమం వద్ద హిమాన్షు అనుమానాస్పదంగా తిరుగుతుండటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులను అలెర్ట్ చేశారు. దీంతో పోలీసులు హిమాన్షు వద్ద ఉన్న ట్రావెల్ బ్యాగ్‌ను తనిఖీ చేశారు. అందులో మహిళ మృతదేహం ఉండటం చూసి షాక్ అయ్యారు. మృతురాలు హిమాన్షు తల్లిగా తెలుసుకున్నారు. డబ్బుల విషయంలో గొడవ జరుగడంతో ఆమెను హత్య చేసినట్లు అతడు చెప్పాడు. దీంతో హిమాన్షును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట ఓడి రచ్చ గెలవాలకునే పాకిస్థాన్‌కు గుణపాఠం "విజయ్ దివస్"

(16 డిసెంబర్ "విజయ్ దివస్" సందర్భంగా)

నేటి బంగ్లాదేశ్, నాటి ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి కోసం 03 డిసెంబర్ 1971న ప్రారంభమైన ఇండో-పాక్ యుద్ధం 13 రోజుల అనంతరం 16 డిసెంబర్ 1971న పాకిస్థాన్ తోక ముడిచి ఓటమిని అంగీకరించడంతో భారత విజయ పతాక రెపరెపల నడుమ భీకర పోరు ముగిసింది. ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి అనంతరం ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన బంగ్లాదేశ్ ఒక దేశంగా ఆవిర్భవించింది. 'బంగ్లాదేశ్ ముక్తి బహానీ' సమక్షంలో నాటి పాక్ ఆర్మీ చీఫ్ ఏఏ ఖాన్ నియాజీతో పాటు 93,000 పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది ఢాకాలో భారత సాయుధ బలగాల ముందు లొంగిపోవటం జరిగింది. దీనితో భారత త్రివిధ దళాలు విజయోత్సవాలను జరుపుకొని జయకేతనం ఎగుర వేశారు. అప్పటి వరకు పాకిస్థాన్‌లో అంతర్భాగంగా ఉన్న ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్) ఈ ఓటమితో స్వతంత్ర దేశంగా ఊపిరి పీల్చుకుంది. ఈ ఇండో-పాక్ యుద్ధంలో 8,000 మంది పాక్ సైనికులు మరణించగా, 25,000 మంది గాయపడ్డారు. ఈ భీకర పోరులో 3,000 మంది భారత సైనికులు అమరత్వం పొందగా, 12,000 మంది గాయపడ్డారు. 1971 ఇండో-పాక్ యుద్ధంలో భారత్ పక్షాన రష్యా నిలువగా, పాకిస్థాన్ వైపు పరోక్షంగా అమెరికా నిలిచి ఆయుధ సహకారాన్ని అందించింది. ఈ మహత్తర గెలుపును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 16 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా 'విజయ్ దివస్' నిర్వహించుకుంటూ, అమర వీరుల త్యాగాలను మననం చేసుకుంటూ, పవిత్ర దేశభక్తి భావంతో నివాళులు అర్పించుట ఆనవాయితీగా మారింది.

పాక్ ఆర్మీ అకృత్యాలు:

1971కు పూర్వం వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్), ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్)లు కలిసి పాకిస్థాన్‌గా కలిసి ఉండేవి. ఈస్ట్ పాకిస్థాన్‌లోని హిందువులు పాక్ ఆర్మీ చేసిన అమానవీయ హత్యలు, మానభంగాలు, చిత్రహింసలతో నరకాన్ని అనుభవించారు. ఈ విధంగా పాకిస్థాన్ ఆర్మీ చేసిన హింసలకు భీతిల్లిన 10 మిలియన్ల బంగ్లాదేశీ హిందువులు ఇండియాలోకి శరణార్థులుగా వలస వచ్చారు. హిందూ సమాజంపై పాకిస్థాన్ ఆర్మీ చేసిన ఆకృత్యాలను వ్యతిరేకించిన భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ పక్షాన నిలిచి యుద్ధం చేయడానికి అంగీకరించింది. కవ్వింపు చర్యల్లో భాగంగా పాక్ వైమానిక బలగాలు ఈశాన్య భారతంలో దాడులు చేసే ప్రయత్నాలను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టగలిగింది. బంగ్లాదేశ్‌లో హిందూవులపై పాక్ ఆర్మీ అరాచకాలను కట్టడి చేయడానికి 'బంగ్లాదేశ్ ముక్తి బహానీ' ఉద్యమంతో చేయి కలిపి 3 డిసెంబర్ నుంచి 16 డిసెంబర్ 1971 వరకు యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో పాక్ ఓటమిని అంగీకరించడంతో 16 డిసెంబర్‌న స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడడం జరిగి పోయింది. భారత త్రివిధ దళాలు సాధించిన ఈ విజయం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది.

ఆపరేషన్ ట్రిడెంట్:

ఫీల్డ్ మార్షల్ మానిక్ షా నేతృత్వంలో భారత సైన్యానికి సిద్ధించిన విజయంతో 16 డిసెంబర్‌న 'విజయ్ దివస్' వేడుకలను ప్రతి ఏట జరుపుకుంటున్నాం. ఈ యుద్ధంలో 93,000 మంది పాక్ సైనికులు భారత్‌కు లొంగి పోగా, 1972 సిమ్లా ఒప్పందం ప్రకారం వారిని తిరిగి పాకిస్థాన్‌కు అప్పగించడానికి భారత్ అంగీకరించింది. డిసెంబర్ 4-5, 1971 తేదీల్లో 'ఆపరేషన్ ట్రిడెంట్' పేరుతో మెరుపు దాడి నిర్వహించి, ఒక్క రక్త బొట్టు చిందించకుండా కరాచీ నౌకాశ్రమాన్ని సునాయాసంగా భారత త్రివిధ దళాలు స్వాధీనం చేసుకోవడంలో సఫలమైనాయి.

నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ కుటిల బుద్ధులకు భారత సాయుధ బలగాలు ధీటైన సమాధానాలను ఎప్పటికప్పుడు ఇస్తూనే, భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడిస్తున్నాయి. ఇప్పటికైన పాక్ మూర్ఖ పాలకులు వక్ర చూపులు, అక్రమ చొరబాట్లకు చరమగీతం పాడి తమ దేశవాసులకు రెండు పూటలా అన్నం అందించే కనీస ప్రయత్నాలు చేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది.

ఇంట ఓడి రచ్చ గెవాలనే పాక్ విఫలయత్నాలు:

నేడు పాకిస్థాన్ ఇంట ఓడి రచ్చ గెలవడంలో దృష్టి కేంద్రీకరిస్తున్నదని, ఇక ముందు ఏ క్షణమైనా భారత్‌తో తడబడితే పాకిస్థాన్ సరిహద్దు రేఖలు చెరిపి వేయబడి అఖండ భారతం ఆవిర్భవించవచ్చని పాకిస్థానీ బలహీన పాలకులు/సైన్యం సత్వరమే గుర్తిస్తే మంచిది. ఆలోచన లేని ఆవేశం అనర్థదాయకమని పలు మార్లు కర్రు కాల్చుకొని వాత పెట్టుకున్న పాకిస్థాన్ గత గాయాలకు లేపనాలను రుద్దుకుంటూ బుద్ధిగా నడుచుకోవడమే తన ముందున్న ఏకైక సన్మార్గం అని అర్థం చేసుకోవాలి.

ఎవరు ఓడినా, ఎవరు గెలిచినా యుద్ధాలతో మరణాలు/గాయాలు మాత్రమే మిగులుతాయి. ఓడినా, గెలిచినా ఆస్తి, ప్రాణ నష్టాలు రెండు పక్షాల్లో భారీగా జరుగుతాయి. శాంతియుత ప్రపంచ జీవన విధానమే ఇరువైపుల శ్రేయస్కారమని గుర్తిద్దాం. యుద్ధాలు లేని ప్రపంచాన్ని నిర్మించుకోవాలి. సర్వ మానవాళి సంబరాల శోభలతో సోదరభావాన్ని శ్వాసిస్తూ శాంతియుతంగా జీవిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

వరాల జల్లు.. పెన్షన్ రూ3 వేలకు పెంపు...

–ఎన్నికల షెడ్యూల్ ముందే రావచ్చన్న జగన్

అమరావతి, డిసెంబర్ 15:విశాఖపట్నానికి ఏపీ కేబినేట్ వరం ఇచ్చింది. మెట్రో రైలుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో విశాఖపట్టణం రాజధాని కాబోతోందనే ఆశలు వెల్లివిరుస్తున్నాయి. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనేక సంక్షేమ పథకాల లబ్దిదారులకు శుభవార్త తెలిపారు. కాబోయే రాజధాని వైజాగ్ లో లైట్ మెట్రోకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. దీంతో పాటు వచ్చే నెలలో అమలు చేయాల్సిన పలు సంక్షేమ పథకాలకు జగన్ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కేబినేట్ భేటీలో జగన్ ఎన్నికల షెడ్యూల్ పై ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు.. ఈసారి ఎలక్షన్ షెడ్యూల్ 20 రోజులు ముందే రావచ్చని, అందరూ సిద్ధంగా ఉండాలని మంత్రులను కోరారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లో ఉచిత చికిత్సల పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడానికి కేబినెట్ ఆమోదించింది. ఇప్పటి వరకూ రూ. 5 లక్షలుగాఉన్న వైద్య ఖర్చుల పరిమితిని ఏకంగా ఐదు రెట్లు పెంచి రూ. 25 లక్షలకు తీసుకెళ్లే నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ నెల 18న రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ లబ్దిదారులకు కొత్త కార్డుల్ని ఇవ్వబోతున్నారు. ఈ నేపథ్యంలో పరిమితి కూడా పెరగడం ఊరట కలుగుతుంది. ఆరోగ్య సురక్ష రెండో విడత కు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. జనవరి 1 నుంచి ఈ పథకం అమలు చేస్తారు. జనవరి లో అమలు చేసే ఇతర పథకాలు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూతకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సామాజిక పెన్షన్ లను ప్రస్తుతం ఉన్న రూ.2750 నుంచి రూ.3000కు పెంచేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో 65 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.

ఎమ్మెల్సీ మృతికి సంతాపం తెలిపిన జగన్ కేబినెట్

అమరావతి, డిసెంబర్ 15: తాడేపల్లిలో జగన్ మంత్రివర్గ సమావేశం జరుగుతుండగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మరణవార్త తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాబ్జీ మృతికి కేబినెట్ సంతాపం తెలిపింది. కేబినెట్ సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించారు.

శుక్రవారం రోడ్డు ప్రమాదంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం చెందారు. ఉండి మండలం చెరుకువాడలో రెండు కార్లు ఢీకొన్న ఘటనలో సాబ్జీ మృతి చెందారు. సాబ్జీ కారు డ్రైవర్, గన్‌మెన్, పీఏకి తీవ్రగాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. ఏలూరు నుంచి భీమవరం వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి.. కలెక్టర్

శ్రీకాకుళం, డిసెంబర్ 15 : జిల్లాలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను అదేశించారు. ఇవాళ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ.. జిల్లాలో డిసెంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. నేటి సత్ సంకల్పం రేపటి వెలుగుకు సహకారం అవుతుందన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా అవుతుందని అందుకు గాను ఇంధన పరిరక్షణ కోసం ఎల్ఈడీ బల్బుల వాడకం గురించి, కరెంట్ ఇస్త్రీ పెట్టెల వాడకం, ఎక్కువ స్టార్ లు వున గృహోపక పరికరాలు వాడకం తదితర వాటి గురించి ప్రజలకు తెలియచేసి విద్యుత్ ను పొదుపుగా వాడే విధంగా ప్రజలకు ఈ వారోత్సవాల్లో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భావితరాలకు విద్యుత్ కొరత లేకుండా చూకోవాల్సిన భాధ్యత మనందరిపైన ఉందన్నారు. జిల్లాలో సూర్య భగవానుడు కొలువున్నాడని, ఆ శక్తిని మనం ఇంధనంగా వినియోగించుకోవడానికి మన జిల్లా ముందుండాలన్నారు. జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీ ప్రారబించారు. విద్యుత్ పొదుపు చేద్దాం.. ధనం ఆదా చేద్దాం, సేవ్ పవర్సేవ్ నేషన్, విద్యుత్ విలువైనది వృధా కాకుండా కాపాడుదాం అనే నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో ఇంధన పొదుపు ప్రచార పోస్టర్ విడుదల చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి, ఈఈలు సత్తారు బైరి నాయుడు, ఈఈ టెక్నికల్ ఎల్ సి హెచ్ పాత్రుడు, ఎస్ ఎ ఓ పి తాతాచార్యులు, దడి ఈ సుదర్శన రావు, ఏడీ పైడి యోగేశ్వరరావు, ఏఈ లు కమల్ హాసన్, సురేష్, వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు సంబంధించి స్టాండర్డ్ ఆన్ మూవింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌ను రూపొందించడానికి ప్రభుత్వ సాంకేతిక కమిటీలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:మోటారు వాహనాల చట్టం 1988, కేంద్ర మోటారు వాహన నిబంధనలు 1989 లకు ఎప్పటికప్పుడు చేసే సవరణల ప్రకారం మెరుగైన రోడ్డు భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలను పెంచవచ్చు. ట్రాఫిక్ చట్టాల అమలు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, యుటి పాలనా యంత్రాంగాల పరిధిలోకి వస్తుంది.

నేషనల్ హైవేస్ అథారిటీ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ) 1033 కాల్ సెంటర్ ఆపరేటర్లకు అందుబాటులో ఉన్న ఆన్-రోడ్ యూనిట్ (అంబులెన్స్ / క్రేన్ / పెట్రోలింగ్ యూనిట్) ను గుర్తించడంలో సహాయపడటానికి కంప్యూటర్ ఎయిడెడ్ డిస్పాచ్ సిస్టమ్ ను అభివృద్ధి చేసింది. డిస్పాచ్ సంబంధిత సమాచారాన్ని ఆన్-రోడ్ యూనిట్లకు చేరవేయడానికి ఎన్ హెచ్ఎఐ ఇఆర్ఎస్ మొబైల్ అప్లికేషన్ ను అభివృద్ధి చేసింది. ఎమర్జెన్సీ కాల్స్ కు వేగంగా స్పందించేలా ఈ వ్యవస్థను అభివృద్ధి చేశారు.

సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్-టెక్నికల్ స్టాండింగ్ కమిటీ (సిఎంవిఆర్-టీ ఎస్ సి), ఆటోమోటివ్ ఇండస్ట్రీ స్టాండర్డ్స్ కమిటీ (ఎఐఎస్ సి) వంటి ప్రభుత్వ టెక్నికల్ కమిటీలు ఎం2 (కేటగిరీ ఎం2 అంటే తొమ్మిది లేదా అంతకంటే ఎక్కువ సీట్లతో, డ్రైవర్ సీటుకు అదనంగా గరిష్ట స్థూల వాహన బరువు ఐదు టన్నులకు మించకుండా ఉండటం) ప్రయాణీకులను తరలించడానికి ఉపయోగించే మోటారు వాహనం) వాహనాలకు మూవింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (ఎంఒఐఎస్) ,ఎం 3 (కేటగిరీ ఎం 3 అంటే డ్రైవర్ సీటుకు అదనంగా తొమ్మిది లేదా అంతకంటే ఎక్కువ సీట్లను కలిగి ఉండి, ఐదు టన్నులకు మించిన స్థూల వాహన బరువును కలిగి ఉన్న ఒక మోటారు వాహనం), ఎన్2 (కేటగిరీ ఎన్2 అంటే సరుకుల రవాణాకు ఉపయోగించే మోటారు వాహనం-స్థూల వాహన బరువు 3.5 టన్నులకు మించకుండా 12 టన్నులకు మించకుండా), ఎన్3 (కేటగిరీ ఎన్3 అంటే సరుకుల రవాణాకు ఉపయోగించే , స్థూల వాహనాన్ని కలిగి ఉండటం. వాహన బరువు 12 టన్నులు) పై ప్రామాణికాన్ని రూపొందించే పనిని చేపట్టాయి.

ఎం ఒ ఐ ఎస్ అనేది ఒక అధునాతన డ్రైవర్ సహాయ వ్యవస్థ, ఇది పైన సూచించిన కేటగిరీ వాహనాలు, పాదచారులు, సైక్లిస్టులు వంటి రోడ్డు వినియోగదారుల ఢీ కొనే పరిస్థితుల నుండి తక్కువ వేగంతో కదిలే డ్రైవర్లకు సహాయపడుతుంది. వాహనం సమీప ఫార్వర్డ్ బ్లైండ్ స్పాట్ లో పాదచారులు , సైక్లిస్టులు ఉన్న విషయాన్ని ఎం ఒ ఐ ఎస్ గుర్తించి డ్రైవర్ కు తెలియజేస్తుంది.

కేంద్ర ఉపరితల రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ రోజు లోక్ సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని తెలియజేశారు.

పట్టణ నగరాభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:భారత ప్రభుత్వం పట్టణాభివృద్ధిలో స్టార్టప్‌లు మరియు సాంకేతిక జోక్యాలను చేర్చింది. నీటి సరఫరా నిర్వహణ, ఘన వ్యర్థాలు నిర్వహణ మొదలైన వివిధ పట్టణ సేవల నిర్వహణలో సాంకేతికత సమర్థవంతంగా ఉపయోగించబడింది. పట్టణ ట్రాఫిక్‌ను పర్యవేక్షించడానికి మరియు నిర్వహించడానికి వివిధ స్మార్ట్ సిటీలలో సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ (ఐ టీ ఎం ఎస్) అమలు చేయబడ్డాయి.

గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్మార్ట్ సిటీ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ (యూ) మరియు అమృత్‌లలో స్టార్టప్‌లు మరియు సాంకేతిక జోక్యాలను పొందుపరిచింది. స్టార్టప్‌లు మరియు సాంకేతిక జోక్యాల విలీనం, వెబ్‌సైట్‌లలో ఉత్తమ వినియోగ సందర్భాలు మరియు మెరుగైన పరిష్కారాల రిపోజిటరీని వెబ్‌సైట్‌లలో ప్రచురించడం, ఉత్తమ పద్ధతులపై సంగ్రహాసమాచారం మరియు పత్రాలను రూపొందించడం,డేటా ఎక్స్ఛేంజ్ (ఐ యూ డీ ఎక్స్) ప్లాట్‌ఫారమ్ లో విజయవంతమైన డేటా కథనాలను ప్రచురించడం ద్వారా వినూత్న పరిష్కారాలను అమలు సమానాలుగా ప్రాచుర్యం చెందేందుకు నిరంతర ప్రయత్నాలు చేసింది. స్టార్టప్‌లు మరియు సాంకేతిక జోక్యానికి మధ్య వ్యవహార సంపర్కం స్మార్ట్ కొనుగోలు మార్గదర్శకాల రూపకల్పన వినూత్న నూతన పరిష్కారాలను స్వీకరించడానికి ఒక ప్రగతిశీల ప్రక్రియ. మార్గదర్శకాలు ప్రగతిశీలమైనవిగా గుర్తించబడ్డాయి మరియు వాటిని గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ కూడా స్వీకరించింది.గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని రాష్ట్ర మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

వీధి వ్యాపారుల రక్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:పట్టణ వీధి వ్యాపారుల (స్ట్రీట్ వెండర్స్) హక్కులను పరిరక్షించడానికి మరియు వీధి వ్యాపార కార్యకలాపాలను నియంత్రించడానికి, ప్రభుత్వం వీధి వ్యాపారుల (జీవనోపాధి మరియు వీధి విక్రయాల నియంత్రణ) చట్టం, 2014ను రూపొందించింది. సంబంధిత నిబంధనలను రూపొందించడం ద్వారా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు చట్టంలోని నిబంధనల ప్రకారం వీధి విక్రయాల కోసం పథకం, ఉప-చట్టాలు మరియు ప్రణాళికలను అమలు చేస్తాయి.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా పేర్కొన్న చట్టంలోని వివిధ నిబంధనల అమలు కోసం రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు అమలు చేసే ఏజెన్సీగా మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. వీధి వ్యాపారుల (జీవనోపాధి రక్షణ మరియు వీధి విక్రయాల నియంత్రణ) చట్టం, 2014 ప్రకారం రాష్ట్రాలు / పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్బీలు) కనీసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వీధి వ్యాపారులను గుర్తించడానికి ఒక సర్వేను నిర్వహిస్తాయి. రెండు సర్వేల మధ్య వ్యవధిలో, ఎవరైనా వ్యక్తి విక్రయించాలని కోరుకుంటే, పట్టణ స్థానిక సంస్థల యొక్క టౌన్ వెండింగ్ కమిటీ అటువంటి వ్యక్తికి వెండింగ్ జోన్ల సామర్థ్యం, స్కీమ్, స్ట్రీట్ వెండింగ్ ప్లాన్ మరియు హోల్డింగ్ కెపాసిటీకి లోబడి వెండింగ్ సర్టిఫికేట్ (సర్టిఫికెట్ ఆఫ్ వెండింగ్) మంజూరు చేయవచ్చు.

పీఎం స్వనిధి పథకం కింద, ఈ మంత్రిత్వ శాఖ 'స్వనిధి సే సమృద్ధి' సబ్-కంపోనెంట్ కింద ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థలలో పీఎం స్వనిధి లబ్దిదారులు మరియు వారి కుటుంబాల యొక్క సామాజిక-ఆర్థిక ప్రొఫైలింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అర్హత ఉన్న వీధి వ్యాపారులను కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతిబీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజన, జననీ సురక్ష యోజన, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై)తో సహా సంక్షేమ పథకాలతో అనుసంధానించడం పీఎం స్వనిధి లక్ష్యం

అంతేకాకుండా దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ (డీఏవై-ఎన్ యూఎల్ఎం)లో భాగంగా పట్టణ వీధి వ్యాపారుల మద్దతుకు సంబంధిత రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలతో అమలు చేయబడుతోంది. ఈ కంపోనెంట్ కింద, వీధి వ్యాపారులను సామాజిక భద్రత పరిధిలోకి తీసుకురావడానికి , నష్టాలు/ అనిశ్చితి నుండి కవరేజీని అందించడానికి; వీధి వ్యాపారుల సుముఖత మేరకు పట్టణ స్థానిక సంస్థలు, భారత ప్రభుత్వ బీమా పథకాలలో లేదా ఏదైనా రాష్ట్ర నిర్దిష్ట బీమా పథకాలలో నమోదు చేసుకునేందుకు వీలు కల్పిస్తాయి.

గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

ప్యాసింజర్ కార్ల భద్రత రేటింగ్ కోసం భారత్ కొత్త కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ జీ. ఎస్. ఆర్ 27 సెప్టెంబర్, 2023 నాటి 698(ఈ) భారత్ కొత్త కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (బీ ఎన్ కాప్)కి సంబంధించి సీ వీ ఎం ఆర్ (సెంట్రల్ మోటర్ వెహికల్స్ రూల్స్), 1989లో కొత్త రూల్ 126ఈ ని చేర్చింది. కింది అంశాలు నిర్దేశించబడ్డాయి: –

"126ఈ. భారత్ కొత్త కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్. – (1)అక్టోబరు 1, 2023న లేదా ఆ తర్వాత దేశంలో తయారు చేయబడిన లేదా దిగుమతి చేసుకున్న కేటగిరీ ఎం 1 యొక్క ఆమోదించబడిన వాహనాలపై ఈ నియమం ప్రకారం కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ వర్తిస్తుంది. ఇంకా, బీ ఎన్ కాప్ ఉంటుంది ఏజెన్సీ ద్వారా పర్యవేక్షించబడే స్వచ్ఛంద కార్యక్రమం.

అక్టోబరు 1, 2023న మరియు 1వ తేదీ నుండి, మోటారు వాహనాల తయారీదారు లేదా దిగుమతిదారు, ఏ ఐ ఎస్ 197 ప్రకారం తమ మోటారు వాహనాన్ని పరిశీలించి, స్టార్ రేటింగ్ కోసం అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన ఏజెన్సీకి ఫారం 70ఏ లో దరఖాస్తును సమర్పించాలి

మోటారు వాహనం స్టార్ రేటింగ్ మూల్యాంకనం కోసం అయ్యే ఖర్చు మరియు అటువంటి మదింపు ఖర్చు సంబంధిత తయారీదారు లేదా దిగుమతిదారుచే భరించబడుతుంది.

ఏఐఎస్-197 ప్రకారం, తయారీదారు లేదా దిగుమతిదారు యొక్క తయారీదారు, దిగుమతిదారు లేదా అధీకృత డీలర్ యొక్క ప్రాంగణాల నుండి, నిర్ణీత ఏజెన్సీ ద్వారా అంచనా వేయడానికి మోటారు వాహనాలు యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడతాయి.నియమించబడిన ఏజెన్సీ ఉప-నిబంధన (2)లో ఎంపిక చేయబడిన వాహనాల అంచనా కోసం నియమం 126లో సూచించబడిన ఏదైనా పరీక్షా ఏజెన్సీని ఎంపిక చేస్తుంది.

తయారీదారు లేదా దిగుమతిదారు ఎంచుకున్న వాహనాలను సబ్-రూల్ (4) కింద ఎంపిక చేసిన పరీక్షా ఏజెన్సీకి పంపాలి.

ఏఐఎస్-197 ప్రకారం వాహనాలను పరీక్షా ఏజెన్సీ మూల్యాంకనం చేస్తుంది మరియు నిర్దేశిత ఏజెన్సీకి అంచనా నివేదికను ఫారమ్ 70 బీ లో సమర్పించాలి.

పరిశీలన మరియు ఆమోదం పొందిన తర్వాత, వాహనం యొక్క స్టార్ రేటింగ్‌ని నియమించబడిన ఏజెన్సీ ద్వారా నియమించబడిన పోర్టల్‌లో అసెస్‌మెంట్ రిపోర్టు అప్‌లోడ్ చేయబడుతుంది:నియమం 126 కింద మినహాయింపు పొందిన వాహనానికి ఈ నియమంలోని ఏదీ వర్తించదు.". ఈ కార్యక్రమం ప్యాసింజర్ కార్ల భద్రత రేటింగ్ భావనను పరిచయం చేస్తుంది మరియు సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకునేలా వినియోగదారులకు అధికారం ఇస్తుంది. ఇది దేశంలో ఓఈ ఎం లు ఉత్పత్తి చేసే కార్ల ఎగుమతి విలువను పెంచుతుంది. అదనంగా, ఈ ప్రోగ్రామ్ కార్ల భద్రత లో అధిక రేటింగ్‌లను సంపాదించడానికి అధునాతన భద్రతా సాంకేతికతలను అందించడానికి తయారీదారులను ప్రోత్సహిస్తుంది.

కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈరోజు లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం అందించారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో చోరీ

ఆమదాలవలస, డిసెంబర్ 15 : ఆముదాలవలస పట్టణంలో కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఇవాళ తెల్లవారుజామున దొంగలు పడ్డారు. సుమారు 6కేజీల పైన వెండి, రెండు తులాల బంగారం, హుండీలోని రూ.50 వేలకు పైగా నగదు అపహరించారు. పోలీస్ క్లూస్ టీం పరిశీలిస్తుంది.ఆముదాలవలస పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. రెండు నెలల్లో సుమారు 6కు పైగా దేవాలయాలు, పట్టణ ప్రధాన రహదారిలో ఉన్న నాలుగు షాపులు, నాలుగైదు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. దీనిపై ఒక్క కేసును కూడా పోలీసులు చేధించకపోవడంతో, పోలీసుల నిఘా లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

సకాలంలో నాణ్యత కలిగిన ఉపకరణాలు అన్న ఇతివృత్తంపై పశ్చిమ జోన్ రక్షణ పరిశ్రమ సమావేశాన్ని నిర్వహించిన డిజిక్యూఎ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: సకాలంలో నాణ్యత కలిగిన ఉపకరణాలు అన్న ఇతివృత్తంపై పశ్చిమ జోన్ రక్షణ పరిశ్రమ సమావేశాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలోని రక్షణ ఉత్పత్తి విభాగం ఆధ్వర్యంలో డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ ఎస్యూరెన్స్ 14 డిసెంబర్ 2023న వడోదరలో నిర్వహించింది. రక్షణ ఉత్పత్తి రంగంలో మేక్ ఇన్ ఇండియా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపారం సులభతరం చేయడం) అన్న భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా రక్షణ ఉత్పత్తిని, నాణ్యత హామీ ప్రక్రియలను క్రమబద్ధం చేసేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ చేపట్టిన నూతన చొరవలను వివిధ భాగస్వాములకు వివరించడం జరిగింది. అదనపు కార్యదర్శి (రక్షణ ఉత్పత్తి) శ్రీ టి. నటరాజన్ ఈ రక్షణ పరిశ్రమ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించగా, డిజిక్యూఎ డైరెక్టర్ జనరల్ లెఫ్టనెంట్ జనరల్ ఆర్ ఎస్ రీన్ అధ్యక్షత వహించారు. గ్రీన్ ఛానెల్ (పర్యావరణ అనుకూల మార్గం), స్వీయ సర్టిఫికేషన్ పథకాలు రక్షణ పరికరాల తయారీదారులకు మరింత స్వయంప్రతిపత్తిని అందించాయని తన ప్రసంగంలో శ్రీ టి. నటరాజన్ తెలిపారు. అదనంగా, రీమోట్ క్యూఎ ఇనస్పెక్షన్ (దూరం నుంచి నాణ్యత హామీ తనిఖీ), రక్షణ పరికరాల ఎగుమతి ప్రోత్సాహక పథకం, రక్షణ పరికరాల పరీక్ష, మౌలిక స

"వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో ప్రతిబింబిస్తుందన్న డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:"వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో ప్రజా సేవలను అందివ్వడంలో ప్రజాస్వామ్యీకరణను ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో ప్రజల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను ప్రారంభించిందని, ప్రత్యేకించి గత ప్రభుత్వాలు విస్మరించిన అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకుంటుందన్నారు.

కేంద్ర సైన్స్ ఆ టెక్నాలజీ; పీఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ (స్వతంత్ర బాధ్యత) సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నేషనల్ టీవీ కాంక్లేవ్‌లో పాల్గొన్న సందర్భంగా ఈ విషయం చెప్పారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, చివరి వ్యక్తి వరకు ప్రభుత్వం చేరుకునేలా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకృషి చేస్తున్నారని అన్నారు.

"వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర, ఇప్పుడు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందరికీ అందేలా చూసేందుకు ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున కసరత్తు చేపట్టడం ఇదే మొదటిసారి" అని ఆయన అన్నారు.

ప్రధాని మోదీ మొదటి నుంచి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని కేంద్రమంత్రి అన్నారు

"సాధారణంగా ఒక సామాన్యుడు నడుపాయం లేదా సేవను పొందేందుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉండేది. అతను ఒక రోజు, రెండుసార్లు వెళ్తాడు, ఆపై అతను వదులుకుంటాడు. కానీ నేడు ప్రభుత్వం వారి గుమ్మం వద్దకు చేరుకుంది. ప్రభుత్వం ఈరోజు వారిని సందర్శించి, వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సొంతంగా ఇల్లు ఉందా లేదా అని ఆరా తీస్తోంది, లేని పక్షంలో, పత్రాలను అందించి ఇప్పుడే రుణం పొందేలా చేస్తుంది. ఆయుష్మాన్ భారత్ విషయంలో కూడా అంతే... ఇప్పటికే ఉన్న వ్యాధులకు బీమా రక్షణతో ప్రపంచంలోనే ఏకైక ఆరోగ్య బీమా పథకం, "అని ఆయన అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ దళారులను తొలగించి అవినీతి రహిత పరిపాలన అందించారన్నారు.

"ఉదాహరణకు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, - మొరాదాబాద్ లేదా కాశ్మీర్‌కు చెందిన వారైనా, హస్తకళల్లో నిమగ్నమైన సాంప్రదాయ కళాకారులలో ఈ విభాగం ఉందని ఎవరూ ఆలోచించలేదు, కాబట్టి ఈ పథకాన్ని చాలా ముందుచూపుతో మరియు ప్రణాళికతో తీసుకువచ్చారు. తర్వాత ప్రధానమంత్రి స్వనిధి పథకం ఉంది, ఇది వీధి వ్యాపారులకు గుర్తింపు మరియు గౌరవాన్ని ఇచ్చింది, కాబట్టి ఈ పథకం మన సంప్రదాయ కళలు, చేతివృత్తులను సంరక్షించడంలో సహాయపడుతుంది. కళాకారులకు ఆదాయ మార్గాలను అందిస్తుంది, "అని ఆయన అన్నారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దుపై వ్యాఖ్యానించిన డాక్టర్ జితేంద్ర సింగ్, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలతో జమ్మూ డ కాశ్మీర్ ప్రధాన స్రవంతి కోసం ప్రధాని మోదీ మార్గం సుగమం చేశారని అన్నారు.

"జమ్మూ కాశ్మీర్ లోని ఉధంపూర్ లోక్‌సభ నియోజకవర్గం ఈరోజు పీఎంజీఎస్వై రోడ్ల నిర్మాణం, ప్రపంచంలోనే ఎత్తైన రైలు వంతెన, ఆసియాలో అత్యంత పొడవైన అత్యాధునిక రహదారి సొరంగం, షాపూర్ కండి ప్రాజెక్ట్, ఉత్తర భారతదేశంలోని మొదటి పారిశ్రామిక బయోటెక్ పార్క్‌లో దేశంలోని మొదటి 3 స్థానాల్లో ఒకటిగా ఉంది. , సది పునరుజ్జీవన దేవికా ప్రాజెక్ట్, అరోమా మిషన్ ఈ కోవలోనిదే" అని ఆయన చెప్పారు.

'గరిష్ఠ పాలన, కనిష్ఠ ప్రభుత్వం' విధానాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ కష్టతరమైన కార్యనిర్వాహకుడు మాత్రమే కాదు, ప్రేరణకు మూలం, అలాగే సాధన ద్వారా స్ఫూర్తినిచ్చే గొప్ప వ్యక్తి కూడా అని అన్నారు.

రక్షిత స్మారక చిహ్నాల రక్షణ, భద్రతకు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:20 13లో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) పనితీరు ఆడిట్ నివేదిక 92 రక్షిత స్మారక చిహ్నాలు కనిపించకుండా పోయినట్లు పేర్కొంది. పాత రికార్డులు, ఆదాయ పటాలు, ప్రచురించిన నివేదికల ఆధారంగా నివేదించబడిన జాడలేని స్మారక చిహ్నాలను జాడ తెలుసుకోవడం/గుర్తించడానికి బలమైన ప్రయత్నాలు భారత పురావస్తు శాఖచే నిర్వహించబడ్డాయి. ఈ కసరత్తు మంచి ఫలవంతమైన ఫలితాలను అందించింది. 92 స్మారక చిహ్నాలలో 74 స్మారక చిహ్నాలు కనుగొనబడ్డాయి. రక్షిత స్మారక చిహ్నాలు మరియు ప్రాం తాల వద్ద వాచ్ మరియు వార్డ్ కోసం మల్టీ టాస్కింగ్ సిబ్బందిని నియమించారు. ఇంకా, ఎంపిక చేసిన స్మారక చిహ్నాల వద్ద ప్రైవేట్ భద్రతా సిబ్బంది తో పాటు సీఐఎస్ఎఫ్ బలగా లను ఏర్పాటు చేశారు. కాలానుగుణ తనిఖీ లు కూడా నిర్వహిస్తున్నారు. రక్షిత స్మారక కట్టడాల రక్షణ మరియు భద్రతకు సంబంధించిన వివిధ అంశాల సమగ్ర పరిశీలన కోసం ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అవగాహన ఒప్పందా న్ని కుదుర్చుకుం ది. ఈ సమాచారాన్ని ఈరోజు రాజ్య సభలో కేంద్ర సాంస్కృ తిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు.

అక్రమ ఫైనాన్స్ రిస్క్‌ను పరిష్కరించడానికి రెండు దేశాల సమిష్టి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:"డిసెంబర్ 13, 2023న మేము భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ రెవిన్యూ సెక్రటరీ శ్రీ సంజయ్ మల్హోత్రా మరియు యూఎస్ ట్రెజరీ అండర్ సెక్రటరీ ఫర్ టెర్రరిజం అండ్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ మిస్టర్ బ్రియాన్ నెల్సన్‌లు భారత-యుఎస్ యాంటీ మనీ లాండరింగ్/కౌంటరింగ్ ది ఫైనాన్సింగ్ ఆఫ్ టెర్రరిజం (ఏఎంఎల్/సిఎఫ్‌టి) డైలాగ్‌ను ఆర్థిక మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో నిర్వహించింది.

కో-చైర్‌లమైన మేము ఇండియా-యు.ఎస్ మల్టీ సమావేశపరిచాము. ఏఎంఎల్/సిఎఫ్‌టి డైలాగ్ మన దేశాలు మరియు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థల అంతటా అక్రమ ఫైనాన్స్ రిస్క్‌ను పరిష్కరించడానికి రెండు దేశాల సమిష్టి ప్రయత్నాలను ఎలా బలోపేతం చేయాలనే దానిపై దృక్కోణాలు మరియు ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి భారతదేశం మరియు యునైటెడ్ స్టేట్స్‌లకు సమర్థవంతమైన ఫోరమ్.

ఫోరమ్ సెషన్‌లలో పాల్గొన్న వారు వర్చువల్ ఆస్తులు మరియు వర్చువల్ అసెట్ సర్వీస్ ప్రొవైడర్‌లతో ప్రతి దేశం యొక్క అనుభవాన్ని చర్చించారు. అక్రమ ఫైనాన్స్ రిస్క్‌లను తగ్గించేటప్పుడు బాధ్యతాయుతమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇరుపక్షాల దృష్టి కేంద్రీకరించబడింది. రెగ్యులేటరీ ఆర్బిట్రేజ్ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) సిఫార్సులకు అనుగుణంగా వర్చువల్ ఆస్తుల కోసం ఏఎంఎల్/సీఎఫ్‌టి ప్రమాణాల అమలును వేగవంతం చేయాల్సిన ఆవశ్యకతను రెండు పార్టీలు గుర్తించాయి.

ప్రయోజనకరమైన యాజమాన్య రిజిస్ట్రీల అమలు, డేటా నాణ్యతను మెరుగుపరిచే సాధనాలు మరియు సమాచారం యొక్క ధృవీకరణతో సహా ప్రయోజనకరమైన యాజమాన్యంలో పారదర్శకతను పెంచడానికి ఆయా దేశాల ప్రయత్నాలను ఇందులో చర్చించారు. మనీలాండరింగ్ మరియు ఇతర ఆర్థిక నేరాలను ఎదుర్కోవడంలో ఇది కీలకమైన దశ. ఇది నిధుల ప్రవాహాన్ని ట్రాక్ చేయడానికి మరియు చివరికి వాటికి బాధ్యులను గుర్తించడానికి అధికారులను అనుమతిస్తుంది.

చివరగా ఆంక్షల అమలుకు సంబంధించి ప్రతి అధికార పరిధి ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను, అలాగే ఆంక్షల ఎగవేత మరియు ఈ ప్రాంతంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా తీవ్రవాద ఫైనాన్సింగ్‌ను మరింత మెరుగ్గా ఎదుర్కోవడానికి సహకారం మరియు సమాచార భాగస్వామ్యాన్ని మెరుగుపరిచే అవకాశాల గురించి మేము చర్చించాము.

మా ప్రతినిధులు ఏఎంఎల్/సీఎఫ్‌టిలోని వివిధ ప్రాంతాలను గుర్తించారు. ఇక్కడ భారతదేశం మరియు యూఎస్ సంయుక్తంగా కలిసి పని చేయవచ్చు మరియు అనుభవాలు మరియు ఉత్తమ అభ్యాసాలను పంచుకోవచ్చు. ప్రత్యేకంగా ఈ వారం ఉత్పాదక చర్చలను రూపొందించడానికి వచ్చే ఏడాది మళ్లీ సంభాషణను ఏర్పాటు చేయడానికి మేము అంగీకరించాము. వచ్చే ఏడాది సంభాషణకు ముందుగానే కొనసాగుతున్న సాంకేతిక స్థాయి చర్చలు మా ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్లడానికి మరియు సహకారం కోసం అదనపు ప్రాంతాలను గుర్తించడానికి కూడా మేము అంగీకరించాము. చివరగా ఎఫ్ఏటీఎఫ్‌లో కలిసి పని చేయడంతో సహా ద్వైపాక్షికంగా మరియు బహుపాక్షికంగా సమన్వయం మరియు సహకారాన్ని పెంపొందించే అవకాశాలను కొనసాగించేందుకు మేము అంగీకరించాము.

భారత్ -యుఎన్‌ని పునఃసమీక్షించడం మరియు సహ-అధ్యక్షుతన ఏఎంఎల్/సీఎఫ్‌టి డైలాగ్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అక్రమ ఫైనాన్స్ రిస్క్‌ను పరిష్కరించడానికి భారతదేశం మరియు యునైటెడ్ స్టేట్స్ సంయుక్తంగా పని చేయాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 ప్రకారం పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణ కోసం అనేక వ్యర్థ పదార్థాల నిర్వహణ నియమాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:2022 సంవత్సరంలో, సంబంధిత వ్యర్థాల నిర్వహణ నియమాల ప్రకారం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ వ్యర్థాలు, ఇ-వ్యర్థాలు, వేస్ట్ టైర్, బ్యాటరీ వ్యర్థాలు, వినియోగించిన ఆయిల్ వంటి పదార్థాల పర్యావరణ అనుకూల నిర్వహణ కోసం మార్కెట్ మెకానిజం ఆధారంగా విస్తరించిన ఉత్పత్తిదారు బాధ్యత (ఈపీఆర్) కూడా అమలు చేయబడింది. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ వ్యర్థాలు, ఈ-వ్యర్థాలు, వేస్ట్ టైర్, బ్యాటరీ వ్యర్థాలు మరియు వినియోగించిన ఆయిల్ కోసం ఈపీఆర్ వ్యర్థ పదార్థాల నిర్వహణ రంగం అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

అలాగే, స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) కింద గత ఎనిమిదేళ్లలో దేశంలో ఘన వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలు, బయో-మెడికల్ వ్యర్థాలు, ఇ-వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ సామర్థ్యం 2014 నుండి పెరిగింది. ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సామర్థ్యం సుమారు 1,05,876 టీపీడీలకు పెరిగింది.

విడిగా ఘన వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్రమాదకర మరియు ఇతర వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, ఈ-వ్యర్థాలు మరియు సీ అండ్ డీ వ్యర్థాల పర్యావరణ అనుకూల నిర్వహణపై కూడా మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 ప్రకారం వ్యర్థాల నిర్వహణ నియమాల అమలు కోసం ఆదేశాలు కూడా జారీ చేయబడ్డాయి. అలాగే, ప్రమాదకర వ్యర్థాలు, ఇ-వ్యర్థాలు మరియు ప్లాస్టిక్ వ్యర్థాల కోసం కాలుష్యం కారక సూత్రం ఆధారంగా పర్యావరణ నష్టాలు / పర్యావరణ పరిహార ఛార్జీలు విధించడానికి మార్గదర్శకాలు అభివృద్ధి చేయబడ్డాయి.

పథకం మార్గదర్శకాల ప్రకారం పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణతో సహా ఘన వ్యర్థాల నిర్వహణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేంద్రం అదనపు సహాయం అందిస్తుంది. ఐదేళ్లలో దేశంలోని స్వచ్ఛనగరాలుగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 (ఎస్బీఎం-యూ 2.0)ని అక్టోబర్ 2021లో ప్రారంభించింది. ఐదేళ్లలో అన్ని పట్టణ స్థానిక సంస్థలు పట్టణాలను, నగరాలను చెత్త రహిత నగరాలుగా మారే లక్ష్యాన్ని చేరుకోవచ్చు. కనీసం 3-స్టార్ సర్టిఫైడ్ (చెత్త రహిత నగరాల కోసం స్టార్ రేటింగ్ ప్రోటోకాల్ ప్రకారం) ఇంటింటి నుంచి చెత్తను సేకరించడం, తడి, పొడి చెత్తను వేరుచేయడం, పురపాలక సంఘాలు ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం వంటి కార్యక్రమాలు చేపడతారు.

2021 నుంచి 2026 వరకు.. అంటే 5 సంవత్సరాల వ్యవధిలో మొత్తం ఆర్థిక వ్యయం రూ.1,41,678 కోట్లు అర్బన్ స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద, చెత్త మూలాల విభజన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించడం, బయో-రిమెడియేషన్, నిర్మాణ వ్యర్థాలు, కూల్చివేత వ్యర్థాల సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి వాటిపై దృష్టి సారించింది. స్వచ్ఛ భారత్ మిషన్ - గ్రామీణ దశ ఎఎ కింద, తాగునీరు మరియు పారిశుద్ధ్య శాఖ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు కార్యాచరణ మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందులో గ్రామ స్థాయిలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలు ఉన్నాయి.కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

ఐసిఎంఆర్- ఎన్ఐఎంఆర్‌లో నూతన అత్యాధునిక సౌకర్యాలు ప్రారంభించిన కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:"జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ - పరిశోధన , ఆవిష్కరణలు ఒక బలమైన ఆరోగ్య పరిశోధన పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి డబల్ ఇంజిన్‌లుగా ఉంటాయి. స్వావలంబన సాధించేందుకు భారతదేశం సాగిస్తున్న కృషిలో జై అనుసంధాన్ కీలక విధానంగా ఉంటుంది" అని కేంద్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పేర్కొన్నారు. . ఈరోజు ఢిల్లీలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (ఐసిఎంఆర్- ఎన్ఐఎంఆర్)లో నూతనంగా కల్పించిన ఐదు కొత్త సౌకర్యాలను డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. డాక్టర్ మాండవీయ ప్రారంభించిన సౌకర్యాలలో టెస్ట్ రీసెర్చ్ లాబొరేటరీ, ఇన్నోవేషన్ కాంప్లెక్స్, కాన్ఫరెన్స్ హాల్ కాంప్లెక్స్ 300-సీట్ల ఆడిటోరియం ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ మాండవీయ తో పాటు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రులు ప్రొఫెసర్ ఎస్‌పి సింగ్ బఘేల్, డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ మాండవ్య మాట్లాడుతూ, "ఈ ప్రారంభోత్సవం ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఒక నిదర్శనం"అని అన్నారు. "గత నాలుగు దశాబ్దాలుగా ఈ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్న, కొత్తగా వ్యాపిస్తున్న వైరల్ ఇన్ఫెక్షన్లు, అతిసార రుగ్మతలు, ఎయిడ్స్ , క్షయ, రక్తపోటు, మధుమేహం, జూనోటిక్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో సహా అనేక రంగాలలో ముఖ్యమైన పరిశోధనలను నిర్వహించాయి. ఇవి కేవలం భవనాలు మాత్రమే కాదు. ఆరోగ్య రంగంలో స్వావలంబన సాధించేందుకు కృషి చేస్తున్న ఆరోగ్య దేవాలయాలు" అని ఆయన వ్యాఖ్యానించారు.

''భారత ఆరోగ్య రంగాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది" అని డాక్టర్ మాండవీయ అన్నారు. . ''జై అనుసంధన్" ప్రాముఖ్యతను వివరించిన మంత్రి " సాధారణ పరిస్థితుల్లో కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ పొందడానికి నెలల సమయం పట్టి ఉండేది. అయితే, దేశంలోనే వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి ప్రపంచానికి చౌక ధరలో నాణ్యమైన వ్యాక్సిన్‌ను అందించాము. అదేవిధంగా ఇంతకుముందు హైడ్రాక్సీ-యూరియా వంటి అరుదైన వ్యాధులకు 14-15 మందులు అందుబాటులో ఉన్నాయి, గతంలో వీటి ధర వదివేల రూపాయల వరకు ఉండేది. . నేడు, ఈ మందులు భారతదేశంలో ఉత్పత్తి అవుతున్నాయి. అతి తక్కు ధరకు మందులు లభిస్తున్నాయి" అని డాక్టర్ మాండవీయ అన్నారు.

దేశాభివృద్ధిలో ఆరోగ్య రంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపిన డాక్టర్ మాండవీయ ఈ రంగంలో ప్రతిరోజూ కొత్త పరిశోధన, అభివృద్ధి ,ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్నాయి అని అన్నారు. ఈ రోజు ప్రారంభించిన సౌకర్యాలు అంతర్జాతీయ ప్రమాణాల మేరకు ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రపంచ అభివృద్ధితో భారతదేశం పోటీ పడటానికి సిద్ధంగా ఉందన్నారు. భారతదేశం ప్రపంచానికి ధీటుగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఐసిఎంఆర్ వంటి సంస్థలు పటిష్టంగా పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక స్థానాన్ని పొందాయని మంత్రి అన్నారు.

ఆరోగ్యం , శాస్త్రీయ ఆధారిత చికిత్స రంగంలో భారతదేశాన్ని ముందంజలోఉంచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తుంది అని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు. కోవిడ్ వంటి వ్యాధులతో పోరాడటానికి అధిక-నాణ్యత ప్రయోగశాలల అవసరాన్నికేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఆరోగ్య రంగంలో కొత్త ఆలోచనలు, కొత్త ఆలోచనలు, కొత్త ఆవిష్కరణలు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు నవ భారత కల సాకారం అయ్యేలా కృషి చేయాలన ఆయన కోరారు.

ఐసిఎంఆర్ సాధించిన ప్రగతిని ప్రశంసించిన మంత్రి దేశ వైద్య పరిశోధన రంగంలో సంస్థ కీలక పాత్ర పోషించిందని అన్నారు.' ఐసిఎంఆర్ సహకారంతో భారతదేశం 110 దేశాలకు కోవిడ్ -19 వ్యాక్సిన్‌లు, డయాగ్నస్టిక్ కిట్లు, వ్యక్తిగత రక్షణ పరికరాలను (ఖఖఇ) అందించింది. ఇది ప్రపంచ ఆరోగ్యం, సంఘీభావం పట్ల దేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని ఆయన తెలియజేశారు.

మలేరియాను ఎదుర్కోవడంలో భారతదేశం పరిశోధనలకు మార్గదర్శకత్వం వహించిన ఐసిఎంఆర్- ఎన్ఐఎంఆర్ లను డాక్టర్ మాండవీయ ప్రశంసించారు. "సంస్థ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం 2030 నాటికి దేశంలో మలేరియా నిర్మూలన కు ఒక అడుగు" అని ఆయన అన్నారు. మలేరియాను నిర్మూలించడంపైనే కాకుండా డెంగ్యూ, జపనీస్ ఎన్సెఫాలిటిస్, చికున్‌గున్యా, ఫైలేరియాసిస్ వంటి ఇతర వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులను కూడా నిర్మూలించడం పై సమిష్టి కృషి చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఆరోగ్య సంరక్షణలో డిజిటల్ హెల్త్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతల ఏకీకరణపై కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రస్తావించారు. . వ్యాక్సిన్, ఔషదాల సరఫరా కోసం డ్రోన్‌లను వినూత్నంగా ఉపయోగించడం, డ్రోన్‌ల ద్వారా అవయవాలను రవాణా చేయడం లాంటి అంశాలు ఆరోగ్య రంగంలో సాధించిన విజయాలకు నిదర్శనంగా నిలుస్తాయని డాక్టర్ మాండవీయ అన్నారు.

భవిష్యత్తులో ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో మానవ, జంతువు పర్యావరణ ఆరోగ్యం యొక్క పరస్పర సంబంధాన్ని గుర్తిస్తూ 'వన్ హెల్త్' విధానం అమలు జరుగుతుందని మంత్రి అన్నారు. ?

కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ రాజీవ్ బహ్ల్, ఐసిఎంఆర్-ఎన్ఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ అనూప్ అన్వికర్ , కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉచితంతో రోడ్డున పడ్డాం.. అదుకోకుంటే ప్రజాభవన్ ముట్టడిస్తాం..

హైదరాబాద్, డిసెంబర్ 15:ఆర్టీసీ ఉచిత బస్సు సర్వీస్ వల్ల ఆటో డ్రైవరలకు తీవ్ర నష్టం జరుగుతుందని బీఎంఎస్ ఆటో యూనియన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 70 శాతం మహిళలు ఆటోల్లో ప్రయాణిస్తారని అన్నారు. అయితే.. గతంలో రోజుకు 1000 రూపాయలు ఆదాయం వస్తే ఇప్పుడు కనీసం 300 కూడా రావట్లేదని వాపోతు న్నారు. గత ప్రభుత్వం రవాణా చట్టం ప్రకారం ఓలా, ఉబర్, రాపిడ్ వైట్ ప్లేట్ బైక్ లకు అనుమతి ఇవ్వొద్దు అని చెప్పిన పట్టించుకోలేదని కన్నీరుమున్నీర యారు. రాష్ట్రంలో 8లక్షల మంది ఆటో డ్రైవర్ లు ఉన్నారని.. వారి భవిష్యత్ అంధకారంలోకి వెళ్ళిందని వాపోతున్నారు. ఆటో సంఘాలతో చర్చలు జరపకపోతే ఛలో హైద్రాబాద్ కు పిలుపునిస్తామని, ప్రజా భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

కాగా, ఉచిత ఆర్టీసీ సర్వీస్ స్కిం రద్దుకు భారతీయ మజ్దూర్ సంఘం అధ్వర్యంలో వరుసగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆటో డ్రైవర్లు తెలిపారు.. తమ సమస్యల పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల తో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈనెల 18న ధర్నాలు, ఎమ్మెల్యేలకు, కలెక్టర్లకు 19న వినతిపత్రాలు సమర్పిస్తామని అన్నారు. 20న ఆర్టీసీ డిపోల దగ్గర శాంతియుతంగా ఆందోళన చేపడతామని చెప్పారు..

మాక్లూర్ ఎంపీటీసీ-2 కిడ్నాప్ ... సిపికి బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు..



నిజామాబాద్, డిసెంబర్ 15:నిజామాబాద్ జిల్లాలో మాక్లూర్ మండల కేంద్రంలోని ఎంపీటీసీ-2 కిడ్నాప్ కు గురికావడం కలకలం రేపుతోంది. మాక్లూర్ మండలానికి చెందిన ఎంపీటీసీ-2 మీరాబాయి ఈనెల 10న కిడ్నాప్ కు గురైందని, మీరాబాయి కుటుంబ సభ్యులు పలువురుపై అనుమానం వ్యక్తం చేస్తూ మాక్లూ ర్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ గురై ఆరు రోజులైనా మీరాబాయి ఆచూకీ దొరకకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు, శుక్రవారం నగరంలోని సీపీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో సంబంధిత అధికారికి వినతి పత్రం సమర్పించారు.

అనంతరం మీరాబాయి భర్త నారాయణ మాట్లాడారు. ఈ నెల 10న ఎంపీపీ మరికొందరు తన నివాసానికి వచ్చి తన భార్య మీరాబాయిని కిడ్నాప్ చేశారని ఆరోపించారు. ఈ విషయమై మాక్లూర్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. సాయంత్రం వరకు ఎంపీటీసీ 2 మీరాబాయిని తీసుకురాకపోతే కుటుంబమంతా ఆత్మహత్య యత్నానికి పాల్పడతామని హెచ్చరించారు. తన భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు వెంటనే స్పందించి కిడ్నాప్ పై విచారణ చేపట్టి వారి చెర నుంచి ఎంపీటీసీ 2 మీరాబాయిని తీసుకురావాలని కోరారు.

ఎంపిటిసి బి2 మీరాబాయిని వదిలిపెట్టకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు చేస్తాం

ఎంపిటిసి మీరాబాయిని వదిలిపెట్టకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని ఎంపిటీసీల జిల్లా అధ్యక్షులు కోటగిరి లక్ష్మీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఓ ప్రజా ప్రతినిధిని ఇలా కిడ్నాప్ చేయడం సరికాదు అన్నారు. వెంటనే బాధ్యులైన ఎంపీపీ ప్రభాకర్, రంజిత్, వైస్ ఎంపీపీ భర్త సుక్కి సుధాకర్, డ్రైవర్ బక్క శ్రీనులపై కిడ్నాప్ కేసుతోపాటు, అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

భార్యా, ఇద్దరు పిల్లలతో సహా తుపాకీతో కాల్చుకుని కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య

సిద్దిపేట డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్): సిద్దిపేట జిల్లాలోనిచిన్నకోడూరు మండలం రామునిపట్లలో విషాదం చోటుచేసుకున్నది. భార్యా, ఇద్దరు పిల్లలతో సహా తుపాకీతో కాల్చుకుని కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆకుల నరేశ్ అనే కానిస్టేబుల్ కలెక్టర్ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన నరే

"అసెస్‌మెంట్, దీర్ఘకాలిక ఫ్రేమ్‌వర్క్"పై నివేదికను విడుదల చేసిన డీపీఐఐటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:భారతదేశం నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, 17 సెప్టెంబర్ 2022న ఆవిష్కృతమైంది. భారతదేశంలో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా ఈ విధానాన్ని రూపొందించారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, లాజిస్టిక్స్ విభాగం, పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం (డీపీఐఐటీ), వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఓసిఐ) ''భారతదేశంలో లాజిస్టిక్స్ ఖర్చు: అసెస్‌మెంట్ మరియు దీర్ఘకాలిక ఫ్రేమ్‌వర్క్'' పేరుతో ఒక నివేదికను కొత్త దిల్లీలో ఈ రోజు విడుదల చేసింది. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిపుణులు, టాస్క్‌ఫోర్స్ సభ్యుల మార్గదర్శకత్వంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్సిఏఈఆర్) వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరిపి నివేదికను తయారు చేసారు.

డీపీఐఐటీ కార్యదర్శి, శ్రీ రాజేష్ కుమార్ సింగ్‌తో పాటు డీపీఐఐటీ లాజిస్టిక్స్ విభాగం ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి సుమితా దావ్రా, ఏడీబీ డిప్యూటీ కంట్రీ డైరెక్టర్ హో యున్ జియోంగ్ సహా ఇతర ప్రముఖులతో కలిసి ఈ నివేదికను ఈరోజు అధికారికంగా ఆవిష్కరించారు.

ఈ నివేదిక బేస్‌లైన్ సమగ్ర లాజిస్టిక్స్ వ్యయ అంచనా, దీర్ఘకాలిక లాజిస్టిక్స్ వ్యయ గణన కోసం ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. ఇది మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ (ఎంఓఎస్ఐపిఐ) సప్లై యూజ్ టేబుల్స్, నేషనల్ అకౌంట్ స్టాటిస్టిక్స్, ఎన్సిఏఈఆర్ 2019 అధ్యయనం, "భారతదేశం లాజిస్టిక్స్ ఖర్చుల విశ్లేషణ'' నుండి అందుబాటులో ఉన్న సెకండరీ డేటాను ఉపయోగిస్తుంది. ప్రపంచ బ్యాంకు గ్రూప్‌లోని బాహ్య నిపుణులు కూడా దీనిని సమీక్షించారు.

ఈ నివేదిక ప్రాథమిక (అన్ని వాణిజ్య ప్రవాహాలు, ఉత్పత్తి రకాలు, పరిశ్రమ పోకడలు కవర్ చేస్తుంది) మరియు ద్వితీయ సర్వే డేటాను అలాగే లాజిస్టిక్స్ ధర అంచనాను అందించడానికి రియల్ టైం బిగ్ డేటాను ఉపయోగించి హైబ్రిడ్ విధానాన్ని సిఫార్సు చేస్తుంది.

లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఆధారాలతో కూడిన నిర్ణయం తీసుకోవడాన్ని నిర్ధారించడానికి, లాజిస్టిక్స్ ఖర్చులను క్రమ పద్ధతిలో (ప్రాధాన్యంగా ఏటా) అంచనా వేయాలి. దీనికి ఒక క్రమబద్ధమైన, ఆవర్తన పద్ధతిలో డేటా సేకరణ ప్రక్రియను సంస్థాగతీకరించడం అవసరం. దీని కోసం ఎన్సిఏఈఆర్‌తో ఒక అవగాహనా ఒప్పందానికి ప్రణాళిక చేయబడింది.

వస్తువులు, సేవల సమర్థవంతమైన తరలింపునకు సంబంధించి పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని నింపేందుకు ఈ నివేదిక నమ్మదగిన అంచనాలను అందిస్తుందని, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని ఆప్టిమైజ్ చేయడంలో, భారతదేశం ప్రపంచ పోటీతత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని డీపీఐఐటీ కార్యదర్శి ఉద్ఘాటించారు.

లాజిస్టిక్స్ ఖర్చు దేశ తయారీ రంగం, ఎగుమతి పోటీతత్వం, గ్లోబల్ పొజిషనింగ్ మొదలైన వాటిపై తీవ్ర ప్రభావం చూపుతుందని డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి ప్రముఖంగా ప్రస్తావించారు. లాజిస్టిక్స్ ధరకు సంబంధించిన కీలకమైన భాగాలకు సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో డేటా లేకపోవడం వల్ల అనధికారికంగా / భారతదేశం లాజిస్టిక్స్ ఖర్చు అంచనాలకు విశ్వసనీయత లేదు. అందువల్ల, శాస్త్రీయ లాజిస్టిక్స్ వ్యయ గణన ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని భావించారు,

ఈ లక్ష్యంతో, ఏడీబీ భాగస్వామ్యంతో జరిగిన వర్క్‌షాప్ తర్వాత ప్రభుత్వం మార్చి 2023లో టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సెక్టోరల్ నివుణులు, దీనికి సంబంధించిన ఇతర మంత్రిత్వ శాఖలు, నీతి ఆయోగ్, ఏడీబీ ప్రతినిధులతో కూడిన ఈ టాస్క్ ఫోర్స్ వరుస సమావేశాలను నిర్వహించి, విశ్వసనీయమైన తీర్మానాలను రూపొందించింది.

ఎన్సిఏఈఆర్ బృందం, బేస్‌లైన్ ఫలితాలను కంప్యూటింగ్ చేయడం, లాజిస్టిక్స్ ఖర్చుల గణన కోసం సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను దీర్ఘకాలంలో రూపొందించడం వంటి అకడమిక్ కసరత్తుకు నాయకత్వం వహించింది, దీనికి అకాడెమియా, బహుపాక్షిక సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు, మంత్రిత్వ శాఖల మద్దతు ఉంది.

ఈ నివేదిక ఫలితాలు పరిశ్రమ ప్రతినిధుల ప్రశంసలు అందుకుంది. మార్కెట్‌లో సానుకూల అవగాహనను పెంపొందించడం, ప్రభుత్వం అనుసరించిన ఈ క్రమబద్ధమైన విధానం, మరింత ప్రభావవంతమైన, ఆధారాలతో కూడిన నిర్ణయం తీసుకోవడం, ఉత్పత్తి వరుస క్రమాలను ప్రణాళిక చేయడం, వనరుల కేటాయింపు మొదలైనవాటిని సులభతరం చేస్తుంది. డేటా, ఈ రంగంలోని ధోరణులపై స్పష్టమైన అవగాహన గుర్తింపునకు దారి తీస్తుంది.

లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తాం- ఈటల రాజేందర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8స్థానాలను గెలుచుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వణుకు పుట్టిస్తోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే ఉంటే ప్రజలు, ధర్మం, న్యాయం గెలిచేవని వ్యాఖ్యానించారు.

గతంలో ఇక్కడ బీజేపీకి కేవలం 1,400 ఓట్లు వచ్చాయని, కానీ ఇప్పుడు ప్రతి గ్రామంలో వందల మంది కార్యకర్తలు తయారయ్యారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలు రాష్ట్రానికి సంబంధించినవని, రేపు జరగబోయే ఎన్నికలు నరేంద్రమోదీకి సంబంధించినవని గుర్తు చేశారు. తానే ఇస్తున్నానని.. తామే చేస్తున్నామని ఏ పథకాన్ని ప్రధాని మోడీ తన క్రెడిట్‌లో వేసుకోలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇస్తోందని మాత్రమే ప్రధాని ఎప్పుడూ చెబుతారన్నారు. కానీ తెలంగాణలో మాత్రం ఏ పథకాన్ని అయినా తానే ఇస్తున్నట్లు కేసీఆర్ చెప్పేవారని గుర్తు చేశారు. కేసీఆర్ ఏమైనా ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నాడా? నీయబ్బ జాగీరా? అని ఎన్నోసార్లు ప్రశ్నించాం. మొన్న జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ గెలిస్తేనే ఏ స్కీములైనా వస్తాయని, పెన్షన్‌లు, కల్యాణలక్ష్మీ ఉంటాయని, రియల్ ఎస్టేట్ ఉండాలంటే కేసీఆర్ ఉండాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని ఈటల రాజేందర్ విమర్శలు గుప్పించారు.

జెమ్ ద్వారా కొనుగోళ్లలో ముందున్న కోల్ ఇండియా లిమిటెడ్ & అనుబంధ సంస్థలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 15:2023-24 ఆర్థిక సంవత్సరంలో, బొగ్గు మంత్రిత్వ శాఖ ద తన ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో (పీఎస్‌యూలు) కలిసి, ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్ (జెమ్) ద్వారా కొనుగోళ్లలో అత్యుత్తమంగా నిలిచింది. సమర్థవంతమైన, పారదర్శక సేకరణ పద్ధతుల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడం బొగ్గు మంత్రిత్వ శాఖ నిబద్ధతకు నిదర్శనం.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో, డిసెంబర్ 10, 2023 నాటికి, మంత్రిత్వ శాఖ ద దాని సీపీఎస్‌ఈల ద్వారా జెమ్ నుంచి సేకరణలు రూ.34,524 కోట్లకు చేరుకుంది. రూ.21,325 కోట్ల సేకరణల లక్ష్యాన్ని ఇది 162% పెరుగుదలతో అధిగమించింది.

జెమ్ ద్వారా చేపట్టిన కొనుగోళ్లలో, దేశంలోని అన్ని సీపీఎస్‌ఈల్లో కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు ముందున్నాయని జెమ్ అధికారులు తెలిపారు. అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు జెమ్ ద్వారా చేపట్టిన మొత్తం సేకరణల్లో బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రస్తుతం రెండవ స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ 1వ స్థానానికి చేరుకోవచ్చని అంచనా.కొనుగోలు ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, డిజిటల్ పరిష్కారాలను స్వీకరించడం, దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడటంలో మంత్రిత్వ శాఖ అంకితభావానికి ఇది నిదర్శనం. బొగ్గు మంత్రిత్వ శాఖ, తన సమర్థవంతమైన నిర్వహణలో కొలమానాలను సృష్టిస్తూనే ఉంది.

ఆసియాన్ ఇండియా మిల్లెట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ అర్జున్ ముండా

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమం మరియు గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా ఈరోజు న్యూఢిల్లీలో ఆసియాన్-ఇండియా మిల్లెట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రులు శ్రీ కైలాష్ చౌదరి మరియు సుశ్రీ శోభా కరంద్లాజే మరియు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహూజా కూడా పాల్గొన్నారు. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరానికి అనుగుణంగా ఈ కార్యక్రమం అవగాహనను పెంచడం మరియు మిల్లెట్ మరియు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులకు భారీ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

భారత్‌తో పాటు కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ మరియు వియత్నాం దేశాల నుండి వచ్చిన ప్రతినిధులను ఉద్దేశించి కేంద్ర మంత్రి శ్రీ అర్జున్ ముండా మాట్లాడుతూ ధాన్యాల ఉత్పత్తి మరియు వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వ విధానాలు మరియు మార్కెట్ ఆవిష్కరణలను హైలైట్ చేశారు. మిల్లెట్ రైతులకు, వినియోగదారులకు మరియు పర్యావరణానికి అసంఖ్యాక ప్రయోజనాలను అందిస్తుందని మరియు ప్రపంచ ఆహార-పోషకాహార భద్రతకు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తుందని శ్రీ ముండా అన్నారు. పెరిగిన వినియోగంతో ముడిపడి ఉన్న సామాజిక-ఆర్థిక, పోషకాహార మరియు వాతావరణ ప్రయోజనాలను హైలైట్ చేశారు. ఈ కార్యక్రమం మిల్లెట్ చైతన్యాన్ని మరియు వ్యవసాయం మరియు పోషకాహారాన్ని మార్చడంలో దాని అపారమైన సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని శ్రీ ముండా తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతతో కూడిన నాయకత్వంలో, అంతర్జాతీయ మిల్లెట్స్ ఇయర్ 2023 మెగా ఈవెంట్‌ను నిర్వహించడంలో భారత ప్రభుత్వం ఒక ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. ఈ సమిష్టి కృషి హద్దులు దాటి ఈవెంట్‌ను అసమానమైన ప్రాముఖ్యత కలిగిన ప్రపంచ మైలురాయిగా మార్చింది. సుస్థిర వ్యవసాయం మరియు పోషకాహార భద్రతపై ప్రధాన మంత్రి శ్రీ మోదీకి ఉన్న లోతైన అవగాహన ప్రపంచ ఎజెండాలో ఆహారాన్ని అగ్రగామిగా ఉంచడంలో భారతదేశం యొక్క చురుకైన పురోగతి వెనుక చోదక శక్తిగా ఉంది. ఆహార భద్రత మరియు మెరుగైన పోషకాహారాన్ని నిర్ధారించడానికి మిల్లెట్ గురించి అవగాహన కల్పించడంలో అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరాన్ని జరుపుకోవడం చాలా ముఖ్యమైనది. ధాన్యం ఉత్పాదకత, నాణ్యత మరియు అనుబంధిత ఉత్పాదక పద్ధతులను పెంచడానికి వాటాదారులను ప్రోత్సహిస్తున్న పరిశోధన మరియు అభివృద్ధితో పాటుగా విస్తరణ సేవలలో పెట్టుబడులకు ఇది దారితీసింది. వాతావరణ మార్పులకు సంబంధించి ప్రపంచ నవాళ్ల నేపథ్యంలో ధాన్యాల ప్రాముఖ్యత మరింత పెరుగుతుంది. మిల్లెట్ ఒక పురాతన ధాన్యం. వీటి ప్రత్యేకత ఏంటంటే ఇవి చిన్నవి కానీ పోషకమైనవి మరియు శరీరానికి బలాన్ని అందిస్తాయి. వ్యవసాయం, వాతావరణం మరియు ఆహార భద్రత విషయంలో మన విధానాన్ని విప్లవాత్మకంగా మార్చే శక్తి మిల్లెట్‌కు ఉంది.

మిల్లెట్ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉండటమే కాకుండా మన ప్రస్తుత అవసరాలకు సరిపోయే స్థిరమైన పరిష్కారాన్ని కూడా అందిస్తాయి అని కేంద్ర మంత్రి శ్రీ ముండా అన్నారు. ఆకలి నిర్మూలన, మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు, స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి మరియు వాతావరణ చర్యలతో సహా కీలకమైన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పరిష్కరించడానికి గింజల సామర్థ్యం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది అనివార్యమైన వనరులు. మిల్లెట్లు విభిన్న వాతావరణాలలో వృద్ధి చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. గరిష్ట పోషక ప్రయోజనాలను అందిస్తూ కనీస వనరులను వాడుకుంటాయని చెప్పారు. ఆహారంలో మిల్లెట్‌ను స్వీకరించడం అనేది మనల్ని పోషించుకోవడం మాత్రమే కాదు ఇది భూమిని పోషించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం మరియు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన, మరింత సురక్షితమైన భవిష్యత్తును నిర్ధారిస్తాయి. మన రైతులపై దాని ప్రభావాన్ని గుర్తించాలని శ్రీ ముండా అన్నారు. ఎందుకంటే ధాన్యాలు కేవలం పంటలు మాత్రమే కాదు అవి అనిశ్చిత వాతావరణంలో స్థిరత్వాన్ని అందించి, అనుకూలమైన దిగుబడులు మరియు స్థిరమైన ఆదాయంతో మన రైతులకు సాధికారతను అందించే మన వ్యవసాయ సంఘాలకు ఆశాజ్యోతి. కనిష్ట నీటి అవసరాలు, తక్కువ కార్బన్ ఉద్గారాలు మరియు కరువు పరిస్థితులలో వృద్ధి చెందగల సామర్థ్యం కోసం ప్రసిద్ధి చెందిన గోధుమలు నిజంగా వాతావరణ అనుకూల పంటల ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి. శాఖాహారం, గ్లూటెన్ రహిత ఆహారం కోసం పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా మిల్లెట్ ప్రత్యామ్నాయ ఆహార వ్యవస్థలను అందిస్తుంది. అలాగే మిల్లెట్ మానవాళికి ప్రకృతి అందించిన బహుమతి, అలాగే స్థిరమైన భవిష్యత్తు కోసం మంచి ఆహార వనరు.

భారత ప్రభుత్వం భారీ ప్రచారాలను ప్రారంభించిందని పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి, వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి మిల్లెట్‌ను పెరుగైన పరిష్కారంగా ఉంచిందని శ్రీ ముండా చెప్పారు. మినుములను ప్రోత్సహించడానికి మరియు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద మిల్లెట్స్ సబ్-మిషన్‌ను చురుకుగా అమలు చేస్తోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ, వివిధ మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్రాల సహకారంతో ప్రచారంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని తెలిపారు. అనేక రాష్ట్ర మిల్లెట్ మిషన్లు మరియు ప్రాజెక్టులను ప్రారంభించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం భారతదేశంలో మరియు ప్రపంచ వేదికపై అనేక ప్రభావవంతమైన కార్యక్రమాలు మరియు వ్యూహాత్మక కట్టుబాట్ల ద్వారా మిల్లెట్ యొక్క విస్తృత అవగాహనను మరియు మిల్లెట్ వినియోగాన్ని పెంచింది. మా ప్రభుత్వ నిబద్ధత మాటల్లో మాత్రమే కాదు అంతకు మించినది అని శ్రీ అర్జున్ ముండా అన్నారు. ఆహార మరియు వ్యవసాయ సంస్థలో మిల్లెట్స్‌ను "ఒక దేశం-ఒక ప్రాధాన్యత ఉత్పత్తి''గా నామినేట్ చేయడం ద్వారా మరియు 21 జిల్లాల్లో ''ఒక జిల్లా-ఒక ఉత్పత్తి''గా విస్తరించడం ద్వారా మిల్లెట్ల సామర్థ్యాన్ని, వాటి పోషక విలువలను మరియు ఆర్థిక సాధ్యతను ఉపయోగించుకున్నామని వివరించారు. 2023 మార్చిలో జరిగిన గ్లోబల్ మిల్లెట్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ మోదీ చేసిన ప్రకటన మిల్లెట్ల కోసం గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ మిల్లెట్‌గా మార్చడం గురించి, మిల్లెట్ సాగు మరియు ప్రపంచ పరిశోధన సహకారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఒక అడుగు అని ఆయన అన్నారు. అది మన అంకితభావానికి ప్రతీక. 25 సీడ్ హబ్‌లు, వివిధ సంస్థల్లో 18 కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ఐఐఎంఆర్ ముఖ్య పాత్ర పోషించింది మరియు ఇతర వ్యవసాయ సంస్థల సహకారంతో 200కు పైగా మెరుగైన రకాల ధాన్యాలను అభివృద్ధి చేసింది. ఇది వార్షిక విత్తన మార్పిడి నిష్పత్తిని 10%కి పెంచే లక్ష్యంతో అధిక నాణ్యత గల తృణధాన్యాల విత్తనాల మిగులు లభ్యతను నిర్ధారించిందని వివరించారు.

వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహూజా మాట్లాడుతూ మిల్లెట్ల ప్రచారం మరియు ఉత్పత్తి కోసం ఆసియాన్ దేశాలతో భారతదేశ దౌత్య సంబంధాలను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. వేడుక సందర్భంగా మెరుగైన మిల్లెట్ ఉత్పత్తి, వినియోగం మరియు యాక్సెసిబిలిటీ కోసం భారత ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ అంతర్జాతీయ మిల్లెట్స్ 2023 కార్యక్రమాల ప్రయాణాన్ని ఒక వీడియో ప్రదర్శన ప్రదర్శన ద్వారా చూపించారు.

కార్యక్రమంలో మొదటిరోజున రెండు ప్యానెల్ చర్చలు జరిగాయి. మొదటి ప్యానెల్, 'ఆగ్నేయాసియాలో ఆకలి మరియు పోషకాహారలోపానికి సంబంధించిన సమస్యలు - మిల్లెట్స్ ఒక పరిష్కారం' పేరుతో జరిగిన సదస్సుకు మహిళా ద శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ సంజీవ్ కుమార్ మోదరేట్ చేశారు. ఇది మిల్లెట్ల యొక్క పోషక యోగ్యత, ప్రపంచ ఆకలిని పరిష్కరించే సామర్థ్యం మరియు పోషకాహార లోపంతో పోరాడటానికి వాటిని పోషకాలతో నిండిన పాక డిలైట్‌లుగా మార్చడానికి అనేక మార్గాలపై ఆసక్తికరమైన అంశాలను అందించింది. రెండవ ప్యానెల్ 'ఆగ్నేయాసియాలోని మిల్లెట్ల చరిత్ర మరియు సంస్కృతి'. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి మిన్ లిల్లీ పాండేయ మోదరేట్ చేశారు. సాంప్రదాయ సంబంధాలను పునరుద్ధరించడంలో మిల్లెట్స్ పాత్రను నొక్కిచెప్పడం ద్వారా ప్రాంతాల మధ్య చారిత్రక మరియు సాంస్కృతిక సంబంధాలను ఇది పరిశోధించింది.

ఈ ఉత్సవం డిసెంబర్ 15, 2023న ముగుస్తుంది. ఈ ఈవెంట్ ఇండోనేషియాలోని జకార్తాలో 22-26 నవంబర్ 2023 వరకు జరిగిన కార్యక్రమానికి కొనసాగింపు. కార్యక్రమంలో రెండవ రోజున ఏపీఈడీఏ ద్వారా బిజినెస్-టు-బిజినెస్ (బి2బి) సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశం భారతదేశం మరియు ఏసియన్ సభ్య దేశాల వ్యాపారాలు, ప్రత్యేకంగా మిల్లెట్లు మరియు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల వ్యాపారంలో నిమగ్నమై ఉన్న వ్యాపారాల మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఒక ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫారమ్‌గా ఉపయోగపడుతుంది. భౌగోళిక సరిహద్దుల్లో సినర్జీలు మరియు వాణిజ్య అవకాశాలను అన్వేషించడంలో పాల్గొనేవారిని సులభతరం చేయడం దీని లక్ష్యం. అనేక స్టార్టప్‌లు మరియు రైతుల నేతృత్వంలోని సంస్థలకు అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం తమ ఉత్పత్తుల ఆకర్షణ మరియు సాధ్యతను అంచనా వేయడానికి ఇది చాలా కీలకం.

అడిషనల్ సెక్రటరీ శ్రీమతి మణిందర్ కౌర్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి శుభా ఠాకూర్ అతిథులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆహార భద్రత, వ్యాపార సహకారం మరియు ఇతర అంశాలపై ప్యానెల్ చర్చలతో పాటు, ఎఫ్‌పిఓలు మరియు స్టార్టప్‌లచే మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల ప్రదర్శన కూడా నిర్వహించబడింది. వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహకారంతో ఆసియాన్‌లోని భారత మిషన్ నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ఉత్సవంలో భారతదేశంతో సహా ఆసియాన్ దేశాలకు చెందిన విధాన రూపకర్తలు, వ్యవస్థాపకులు, నిపుణులైన స్టార్టప్‌లు మరియు అధికారులు పాల్గొంటున్నారు.

2023 అక్టోబర్‌లో ఈఎస్ఐ పథకం కిందకు వచ్చిన 17.28 లక్షల మంది కొత్త ఉద్యోగులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:'ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్' (ఈఎస్ఐసీ) తాత్కాలిక ఉపాధి సమాచారం ప్రకారం, 2023 అక్టోబర్‌లో 17.28 లక్షల మంది కొత్త ఉద్యోగులు ఈఎస్ఐ పథకంలో చేరారు.

ఆ నెలలో దాదాపు 23,468 కొత్త సంస్థలు నమోదయ్యాయి, ఈఎస్ఐసీ సామాజిక భద్రత గొడుగు కిందకు వచ్చాయి.

2023 అక్టోబర్‌లో, మొత్తం 17.28 లక్షల మంది కొత్త ఉద్యోగుల్లో, యువతకు ఎక్కువ ఉద్యోగాలు వచ్చాయని సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

కొత్తగా నమోదైన మొత్తం కార్మికుల్లో, 25 సంవత్సరాల వయస్సు గల యువ ఉద్యోగులు 8.25 లక్షల మంది. మొత్తం ఉద్యోగులలో ఇది 47.76% వాటా.

లింగాల వారీగా విశ్లేషిస్తే, మహిళల నికర నమోదు 3.31 లక్షలు. 2023 అక్టోబర్‌లో మొత్తం 51 మంది లింగమార్పిడి ఉద్యోగులు కూడా ఈఎస్ఐ పథకం కింద పేర్లు నమోదు చేసుకున్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి ప్రయోజనాలు అందించేందుకు ఈఎస్ఐసీ కట్టుబడి ఉందని ఇది వెల్లడిస్తోంది.

సమాచారం ఎప్పటికప్పుడు మారుతుంటుంది కాబట్టి, ఈ ఉద్యోగిత సమాచారాన్ని తాత్కాలికంగా చూడాలి.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు మెడికల్ హెల్త్ క్యాంప్



హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ హెల్త్ క్యాంప్ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి గారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్, వారసిగుడ లోని ఇందిరా నగర్ కమ్యూనిటీ హాల్లో మొదటి అంతస్తులో నమ్రత జస్వాల్,అమన్ వేదిక సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు, తెలంగాణ ప్రభుత్వ వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ సంయుక్తంగా నిర్వహిస్తున్న మొబైల్ మెడికేర్ యూనిట్ (ఓఓజ) లో భాగంగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి విచ్చేసి పేషెంట్లకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రవి హీలియన్ హాస్పిటల్ ఎండి డా. బి. విజయ్ భాస్కర్ గౌడ్ పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు పి జ్యోతి, ఏఎన్ఎం అనిత, సైకాలజిస్ట్ జగన్నాథం ప్రవీణ్, అమన్ వేదిక సిబ్బంది మాయ బ్రహ్మ ,కళావతి, రైజా, స్వప్న, నాగభూషణం, రెడ్ క్రాస్ వాలంటీర్లు ఎస్ ఎం ప్రగతి, షబానా, రూప, వెంకట్, ఫార్మసిస్ట్ ఏపీ లక్ష్మి, సందీప్, గోపాల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపద్బాంధవుడు తోటకూరి శీనన్న

మహబూబాబాద్, డిసెంబర్ 15(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామంలో గాదెరాజు ఉప్పలయ్య గత కొద్దిరోజుల క్రితం మరణించగా అతని దశదినకర్మను ఉద్దేశించి వారి కుటుంబానికి శుక్రవారం రోజు 50 కేజీల బియ్యాని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ అందించడం జరిగింది. గతంలో కూడా చనిపోయిన ప్రతి కుటుంబానికి ఏదో విధంగా సహాయం చేస్తున్నారని అదేవిధంగా తినడానికి బియ్యం లేవు అని తెలిస్తే వెంటనే వారి ఇంటికి వెళ్లి బియ్యం ఇచ్చి సహాయం చేసే పెద్ద మనసున్న మహాను భావుడు అని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి,ఉపాధ్యక్షుడు బొమ్మెరబోయిన ప్రభాకర్, సోమయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి,గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు గద్దల సుధాకర్, బెల్లంకొండ వెంకన్న ,బిక్షపతి శ్రీనివాస్, బొల్లోజు సోమచంద్ర, ఎండి వలీపాషా ,రహీవ్ రాన్,బచ్చు ప్రభాకర్, ఎండి

రోహిణి సెక్టార్ -16, వసంత్ విహార్‌లో మూడు సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లతో పాటు ఎన్ఐటీఆర్‌డిలోని రోబోటిక్ యూనిట్‌లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అలకనంద, రోహిణి సెక్టార్ -16, వసంత్ విహార్‌లో మూడు సీజీహెచ ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లతో పాటు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీబీ అండ్ రెస్పిరేటరీ డిసీజెస్ (ఎన్ఐటీఆర్‌డి)లోని రోబోటిక్ యూనిట్‌ను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 341 సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు దాదాపు 44 లక్షల మంది లబ్ధిదారులకు సేవలు అందిస్తున్నాయి. కొత్తగా మరో మూడు సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు మరియు శస్త్రచికిత్స కోసం రోబోటిక్ యూనిట్‌తో లబ్ధిదారుల ఆరోగ్య సంరక్షణ గణనీయంగా మెరుగుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, కేంద్ర విదేశీ వ్యవహారాలు మరియు అంతర్జాతీయ సంబంధాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ మీనాక్షి లేఖి, ఎంపీ శ్రీ రమేష్ బిధూరి పాల్గొన్నారు.

''సీజీహెచ్ఎస్ పరిధిలోకి వచ్చే నగరాల సంఖ్య 2014లో 25 ఉండగా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కారణంగా వాటి సంఖ్య 80కి పెరిగింది. ఈ కేంద్రాలు త్వరలో భారతదేశంలోని 100 నగరాలకు చేరుకుంటాయి" అని డాక్టర్ మాండవ్య పేర్కొన్నారు.

"మీ ఆరోగ్యం, మా లక్ష్యం" అనే సీజీహెచ్ఎస్ లక్ష్యాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి పునరుద్ఘాటిస్తూ "సీజీహెచ్ఎస్ లబ్ధిదారులకు వారి నివాసానికి దగ్గరగా ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. ఇది దేశంలోని అన్నిభాగాలకు చేరువయిందని చెప్పారు. "శస్త్రచికిత్స అవసరమయ్యే క్షయవ్యాధితో బాధపడుతున్న రోగులకు సరైన ఆరోగ్య సౌకర్యాలను నిర్ధారించడంతో పాటు రోబోటిక్ సర్జరీ వారికి సరైన సంరక్షణను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని డాక్టర్ మాండవ్య కూడా పేర్కొన్నారు. ''దేశంలోని అన్నిప్రాంతాలకు అందుబాటులో ఉన్న మరియు సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడం మా లక్ష్యం మరియు ఆరోగ్యకరమైన దేశానికి పునాది" అని కేంద్రమంత్రి అన్నారు.

ఆరోగ్యకరమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన మరియు సంపన్నమైన దేశాన్ని పెంపొందించాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రి "సరసమైన ధరలకు సమగ్ర నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించే ప్రయత్నాల్లో భాగంగా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్యాకేజీని సవరించిన బహుళ-స్థాయి విధానాన్ని అనుసరించింది" అని తెలిపారు. ఎంప్యానెల్ చేయబడిన ప్రైవేట్ ఆసుపత్రులలో సీజీహెచ్ఎస్ ప్యాకేజీల రేట్లు, లబ్ధిదారులు వారి లావాదేవీలలో మరియు ఆసుపత్రులకు ప్రయోజనం చేకూర్చే నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. ఆయుష్మాన్ భారత్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లుగానే నేషనల్ హెల్త్ అథారిటీ ప్లాట్‌ఫారమ్ ఈ ప్రయోజనం కోసం అమలు చేయబడిందని, ఈ సదుపాయం లబ్ధిదారులకు ప్రాధాన్యత చికిత్స అందించడానికి ప్రైవేట్ ఆసుపత్రులకు వనరులను సమకూర్చే ప్రక్రియలను సులభతరం చేస్తుందని ఆయన నొక్కి చెప్పారు. డా. మాండవీయ ఇంకా మాట్లాడుతూ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా లబ్ధిదారులకు అనుభవాన్ని మరింత మెరుగుపరిచేందుకు రీయింబర్స్‌మెంట్ ప్రక్రియ సులభతరం చేయబడిందని వివరించారు.

ప్రపంచంలో సూచించిన 10 ఔషధాలలో 4 భారతదేశంలో తయారు చేయబడిన జెనరిక్ ఔషధాలే అని హైలైట్ చేస్తూ డాక్టర్. మాండవీయ "జన్ ఔషధి మందులు కూడా సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్లలో అందించబడతాయి. కేవలం సీజీహెచ్ఎస్ లబ్ధిదారులకు మాత్రమే కాకుండా ప్రజలందరికీ అందించబడతాయి." అని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు మౌలిక సదుపాయాల పరివర్తనను తెలియజేస్తూ "భారతదేశంలో 1.6 లక్షలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు స్థాపించబడ్డాయి. ప్రతి 10,000 మందికి ఒకటి ప్రజలకు సంపూర్ణ చికిత్సను అందిస్తున్నాయి" అని డాక్టర్ మాండవియ ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ డాక్టర్ మనస్విని కుమార్, కేంద్ర ప్రభుత్వ హెల్త్ సర్వీస్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ జైన్, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి ఎమ్మెల్యేలు ఉండవల్లి, మేకపాటి

అమరావతి, డిసెంబర్ 15: వైసిపి ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ), మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి) టిడిపిలో చేరారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో వారు సైకిల్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే సమయంలో చేనేత సంఘం నాయకుడు బూదాటి రాధాకృష్ణయ్య కూడా తెలుగుదేశంలో చేరారు.

జగన్ అపరిచితుడు.. చెప్పింది ఒక్కటీ చేయరు: చంద్రబాబు

చేరికల సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, వచ్చే ఏడాది జనవరిలో సైకిల్ వేగం మరింత పెరుగుతుందని అన్నారు. . "రాష్ట్రంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. వైకాపాలో ప్రకంపనలు మొదలయ్యాయి. జగన్.. అన్ని సంప్రదాయాలను నాశనం చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడారా ఆయన ఒక అపరిచితుడు.. చెప్పింది ఒక్కటీ చేయరు. తల్లి, చెల్లికి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వరు. జగన్.. రాష్ట్రంలో అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారు. వైకాపా నావకు చిల్లు పడింది.. బయటపడే పరిస్థితి లేదు" అని తేల్చి చెప్పారు.

తిరుమలలో కప్పేసిన పొగమంచు.. ఆ మార్గాలను మూసివేసిన టీటీడీ

తిరుపతి, డిసెంబర్ 15: తిరుమలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. శ్రీవారి సప్తగిరులను మొత్తం మేఘాలు కప్పేశాయి. పొగమంచు నిండి ప్రకృతి రమణీయంగా కనిపిస్తున్న తిరుగిరులను చూసి భక్తులు మైమరిచిపోతున్నారు. అయితే మరోవైపు వాహనదారులు మాత్రం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

ఈ క్రమంలోనే టీటీడీ అధికారులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యలుగా శ్రీవారి పాదాలు, పాపవినాశనం మార్గాలను తాత్కాలిక ంగా మూసివేశారు. అలాగే ఘాట్ రోడ్డులో వెళ్లే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నందినగర్ ఇంటికి చేరుకున్న కేసీఆర్.. దిష్టి తీసి హారతితో స్వాగతం

హైదరాబాద్, డిసెంబర్ 15:సోమాజిగూడ యశోద ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. నేరుగా నందినగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. సొంతింటికి చేరుకున్న కేసీఆర్‌కు సాంప్రదాయ పద్ధతిలో దిష్టి తీసి, హారతితో ఇంట్లోకి స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ తన ఇంట్లోకి అడుగుపెట్టారు.

కేసీఆర్‌కు ఎడమకాలి తుంటి ఫ్రాక్చర్ కావడంతో యశోద ఆస్పత్రిలో ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు చికిత్స అనంతరం కోలుకున్న నేపథ్యంలో కేసీఆర్‌ను శుక్రవారం ఉదయం డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా తనకు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులు సహా యశోద సిబ్బందికి కేసీఆర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తన కోసం వచ్చిన అభిమానులకు అభివాదం చేశారు.

పొంగులేటిని కలిసిన యువనేత గోపి

ఖమ్మం, డిసెంబర్ 15 (నేటినిజం ప్రతినిధి): రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాదులోని సచివాలయంలో కాంగ్రెస్ యువనేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరాభిమాని గోపి కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పొంగులేటి శీనన్న గత ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసి అనుకున్నట్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం జరిగిందని ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ప్రజా హృదయనేత శీనన్నకు కీలకమైన బాధ్యతతో కూడిన శాఖలు రావడం చాలా ఆనందంగా ఉందని జిల్లా వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల వారు గత ప్రభుత్వ హయాంలో నిరం కుశ విధానాల వల్ల మోసపో యిన వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భరోసాతో ఉన్నారని పొంగు లేటి అభి మానులు కార్యకర్తలు చాలా సంతో షంగా ఉన్నారని హర్షం ప్రకటించారు.

న్యూఢిల్లీలో జరిగిన దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ భాగస్వాముల సమావేశంలో పాల్గొన్న చరణ్‌జిత్ సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:న్యూఢిల్లీ లో జరిగిన దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ భాగస్వాముల సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ చరణ్‌జిత్ సింగ్ పాల్గొన్నారు. ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాలను సాధించడంలో దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ పాత్ర కీలకంగా ఉంటుందని శ్రీ చరణ్‌జిత్ సింగ్ పేర్కొన్నారు.

ప్రజల జీవనోపాధి,గ్రామీణ కుటుంబాల ఆరోగ్యం మరియు పోషకాహార స్థితిపై ప్రభావం చూపిస్తున్న వివిధ అంశాలను గుర్తించాల్సి ఉంటుందన్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ''సంగతన్, స్వాస్త్య, సమృద్ధి'' ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూ లోగోను ఆయన ఆవిష్కరించారు.

దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూ ల మధ్య సమన్వయం సాధించాల్సి ఉంటుందని జాతీయ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గ్రామీణ జీవనోపాధి విభాగం సంయుక్త కార్యదర్శి , శ్రీమతి స్మృతి శరణ్ అన్నారు. మహిళల నేతృత్వంలో, మహిళల యాజమాన్యంలో నడుస్తున్న సంస్థలు ఈ అంశంలో కీలకంగా ఉంటాయన్నారు. సంపూర్ణ ప్రభుత్వ విధానంలో అర్హులందరికీ తక్కువ ఖర్చుతో లబ్ధి కలిగే విధంగా కార్యక్రమాలు అమలు జరగడానికి భాగస్వాములు ప్రభుత్వానికి సహకారం అందించాలని ఆమె పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాల్లో దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ఒకటి . గ్రామీణ ప్రాంతాల్లో ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాలు సాధించడానికి వివిధ సంస్థలతో కలిసి పనిచేయడానికి ఉన్న అవకాశాలను గుర్తించడానికి భాగస్వాముల సమావేశాన్ని మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది.

ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూపై గ్రామీణ ప్రజల్లో అవగాహనను పెంపొందించడం, ఆరోగ్యకరమైన ప్రవర్తనలను ప్రోత్సహించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు అందించడానికి దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు చేస్తున్న కృషి, సాధించిన విజయాలు పంచుకోవడం లక్ష్యంగా సమావేశం ఏర్పాటయింది. లక్ష్య సాధన కోసం అనుసరించాల్సిన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడానికి నిర్వహిస్తున్న సంప్రదింపుల శ్రేణిలో సమావేశం మొదటిది, అమలు జరుగుతున్న విధానాలను కొనసాగించి, భాగస్వాముల మధ్య సమన్వయం సాధించి మరింత పటిష్టంగా దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

చహత్తీస్‌గఢ్ రాష్ట్ర మిషన్ డైరెక్టర్, స్టేట్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి పద్మినీ సాహూ తమ రాష్ట్రంలో ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాలు సాధించడానికి అమలు చేస్తున్న ప్రణాళికను వివరించారు.వివిధ వర్గాల సహకారంతో లక్ష్యాల మేరకు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మిషన్ అమలులో పాల్గొంటున్న ఃఓఉఈ, ఖఅఎ ఇండియా, జజఎఅఇఈ ఆంజ సంస్థల ప్రతినిధులు లక్ష్య సాధన దిశగా అమలు జరుగుతున్న చర్యలను వివరించారు. ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత కింద అమలు జరుగుతున్న కార్యక్రమాలపై చర్చలు జరిగాయి.

దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ అమలులో సమూల మార్పులు అమలు చేసి మరింత సమర్థంగా లక్ష్యాలు సాధించడానికి ఈ సమావేశం కీలకంగా ఉంటుంది. . వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించడం, ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం,సురక్షిత మంచినీటి సరఫరా లక్ష్యాల సాధన కోసం చర్యలు అమలు చేయడం, గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించడం, పేదరికాన్ని నిర్మూలించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ను అమలు చేస్తోంది.

గవర్నర్ గతంలో మాట్లాడింది.. ఇప్పుడు మాట్లాడింది సమీక్ష చేసుకోవాలి : కడియం శ్రీహరి

హైదరాబాద్, డిసెంబర్ 15:ఇవాళ ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ చేసిన ప్రసంగంలో కొత్తదనం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. గవర్నర్ గతంలో మాట్లాడింది, ఇప్పుడు మాట్లాడింది సమీక్ష చేసుకోవాలని కడియం సూచించారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కడియం శ్రీహరి మాట్లాడారు.

గవర్నర్ ప్రసంగం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చదివినట్లు ఉంది. గత పది సంవత్సరాలుగా తెలంగాణ తిరోగమనంలో ఉన్నట్లు గవర్నర్ ప్రసంగం ఉంది. కానీ జాతీయ స్థాయిలో అనేక తెలంగాణ అవార్డులు అందుకున్నది గవర్నర్ మరిచిపోయారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను తలదన్ని తెలంగాణ వరి ఉత్పత్తిలో ముందు నిలిచింది. తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది నిజం కాదా? ఐటీ ఉత్పత్తులు, ఎగుమతుల్లో హైదరాబాద్ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించింది అని శ్రీహరి తెలిపారు.

గవర్నర్ అబద్ధాలు చెప్పడం దురదృష్టకరం

ప్రజలందరూ ఇప్పుడు సంతోషపడుతున్నట్లు మాట్లాడడం సరైంది కాదు. పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చారు. కానీ ఇప్పుడు తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నారు అని చెప్పడం సముచితం కాదు. తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయిందని గవర్నర్ చెప్పడం సరికాదు. గవర్నర్ అబద్ధాలు చెప్పడం దురదృష్టకరం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నారు. 2014లోనే తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయింది. ఇప్పుడు కావడమేమిటి అని కడియం ప్రశ్నించారు.

గవర్నర్ చేత కాంగ్రెస్ అసత్యాలు చెప్పించింది..

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ఎటువంటి ప్రణాళిక గవర్నర్ ప్రసంగంలో లేదు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన రూట్ మ్యాప్ గవర్నర్ ప్రసంగంలో లేదు. అది ఉంటే బాగుండేది. గవర్నర్ చేత ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అసత్యాలను చెప్పించింది. గవర్నర్ ప్రసంగంలో దళిత బంధు ప్రస్తావన లేదు. మద్దతు ధరకు రూ. 500 కలిపి ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. దానిపై గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావన లేదు. దీన్ని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కనబడడం లేదు. ప్రభుత్వం విడుదల చేసే శ్వేత పత్రాలపై మా నుండి కూడా సరైన సమాధానం ఉంటుంది అని కడియం పేర్కొన్నారు.

తుమ్మల,భట్టిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన మల్లిబాబు యాదవ్

ఖమ్మం, డిసెంబర్ 15 (నేటినిజం ప్రతినిధి): ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లులను హైదరాబాదులోని వారి కార్యాలయాలలో కలిసి పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు వారిని ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. తదనంతరం మల్లి బాబు యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ... ఈరోజు చాలా శుభదినం అని, తెలంగాణ రాష్ట్ర నిరంకుశ గడీల పాలనను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని, ముఖ్యంగా ఖమ్మం జిల్లా నాయకులు చాలా కీలక పాత్ర పోషించారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యతనిచ్చి మంత్రివర్గంలో ప్రధాన శాఖలు కేటాయించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన ఆరు హామీలల్లో రెండు హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చారని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా 100 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని, అధికారం చేపట్టిపట్టుమని పదిరోజులు కూడా కాకుండానే హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సిందిపోయి తమ ఉనికి ఎక్కడ కోల్పోతామోనన్న భయంతో బిఆర్ఎస్ నాయకులు తమ పాత బుద్ధి పోనిచ్చుకోక, ఇంకా అధికారంలో ఉన్నామేమో నన్న ధ్యాసలో మాట్లాడుతున్నారని, ఈ పద్ధతిని ఇకనైనా మార్చుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో వాగదాని పుల్లారావు, గంగదేవుల లోకేష్ యాదవ్, కమర్తపు మురళి, నాగ సీతారాములు, తోటకూరి శివయ్య, షేక్ పతే మహమ్మద్, వడ్లమూడి దుర్గాప్రసాద్, మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్, ప్రభాకర్ యాదవ్, తదితరులున్నారు.

మహిళలకోసం 'మహాలక్ష్మీ' పథకం చారిత్రాత్మకం

-ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.. ప్రభుత్వానికి సహకరించాలి

-బిసి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు సిద్దాంతం శ్యామల

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించడం పట్ల బిసి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు సిద్దాంతం శ్యామల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ప్రజా రవాణా వ్యవస్థలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల కు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం పట్ల మహిళలతో పాటు అమ్మాయిలకు రక్షణ లభిస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలు గుర్తింపు కార్డును చూపించి గమ్య స్థానాలకు ప్రయాణిస్తూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రజలను సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్య శ్రీ పథకాన్ని పునరుద్ధరించి పది లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ రెండు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న ఆశా బావాన్ని వ్యక్తం చేసారు. మహిళలంతా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్యామల సూచించారు.

ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ముందుగానే జరగనున్నాయా? కీలక వ్యాఖ్యలు చేసిన జగన్

అమరావతి, డిసెంబర్ 15: ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ముందుగానే జరగనున్నాయా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇవాళ జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు అందుకు బలాన్నిస్తున్నాయి. అనుకున్నదానికంటే కాస్త ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మంత్రులకు జగన్ సూచించారు.

తెలంగాణలో 20 రోజుల ముందే షెడ్యూల్ విడుదలయ్యిందని మంత్రులకు జగన్ గుర్తుచేశారు. ఏపీలోనూ ముందస్తుగానే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే మంత్రులు పూర్తి సన్నద్ధంగా ఉండాలని.. ఫిబ్రవరి మొదటివారంలోపే అన్ని కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్‌లో జరగాల్సి ఉంది. కానీ తాజాగా సీఎం జగన్ వ్యాఖ్యలను బట్టి చూస్తే ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది.

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నెహ్రూ నాయక్

మహబూబాబాద్, డిసెంబర్ 15(నేటినిజం ప్రతినిధి): హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి అయిన సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ నాయకులు, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునా యక్ అన్న జాటోత్ నెహ్రూ నాయక్ మరియు ఏఐసిసి మెంబర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో

జి. ఉమామహేశ్వర్ కథల సంపుటి

నెమలీకలు-నెమరువేతలు

పరిచయ సభ

అధ్యక్షులు
డా. ఏనుగు నరసింహారెడ్డి
ముఖ్య అతిథి
సమ్మెట ఉమాదేవి
విశిష్ట అతిథి
మామిడి హరికృష్ణ
గౌరవ అతిథి
సుధాకర్ నీల్
ఆత్మీయ అతిథులు
కోడూరి విజయ్‌కుమార్
గుడిపాటి

వేదిక: రవీంద్రభారతి మినీహాలు, హైదరాబాద్

తేదీ: ఆదివారం, 17 డిసెంబర్ 2023
ఉదయం 10.30 గంటలకు
అందరూ ఆహ్వానితులే

ఉభయ సభలను ఉద్దేశించి
గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందర రాజన్ గారి ప్రసంగం

హైదరాబాద్, డిసెంబర్ 15:ప్రజాకవి, పద్మవిభూషణ్ స్వర్గీయ శ్రీ కాళోజీ నారాయణరావుగారి యొక్క

"మూడు కోట్ల మేటి ప్రజల
గొంతొక్కటి కోరికొక్కటి
తెలంగాణ వెలసి నిలిచి
ఫలించాలె భారతాన!"

పలుకులతో, ఈ చారిత్రక సభలో నా యొక్క ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నాను.

ఈ పవిత్ర సభలో ఆసీనులైన గౌరవ శాసన మండలి అధ్యక్షులు, గౌరవ శాసన సభాపతి, గౌరవ శాసన మండలి సభ్యులు, గౌరవ శాసనసభ సభ్యులకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందలు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజల ఆదరాభిమానాలతో విజయం సాధించి, పదవీ బాధ్యతలు స్వీకరించిన గౌరవ శాసన సభ్యులకు శుభాభినందనలు. నూతన మంత్రి వర్గాన్ని చూస్తుంటే ఆనందంగా ఉంది. అనుభవంతో కూడిన మంత్రివర్గం, యువ సారథ్యంలో కొలువుదీరింది. ఈ కూర్పు తాను నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందని నేను సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను.

ఈ నూతన మంత్రివర్గానికి నా శుభాకాంక్షలు. ప్రజా సేవకులుగా, ప్రజా క్షేమమే లక్ష్యంగా సాగుతోన్న మీ ప్రయాణం ఫలప్రదం కావాలని,

మీ పదవీకాలం విజయవంతంగా, సంతృప్తికరంగా, ప్రజల క్షేమమే లక్ష్యంగా సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

త్వరలో మనం నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నాం. 2023 సంవత్సరం తెలంగాణ ప్రస్థానంలో మంచి మార్పునకు శ్రీకారం చుట్టిన ఏడాదిగా చరిత్రలో నిలిచిపోతుంది. ఈ మార్పు ఫలాలు ఇప్పటికే మొదలయ్యాయి. కొత్త సంవత్సరంలో ఈ ఫలాలు సంపూర్ణంగా తెలంగాణ అందుకునే దిశగా అడుగులు పడబోతున్నాయని చెప్పటానికి సంతోషిస్తున్నాను. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజలకు అందుబాటులో ఉండే పాలనకు మా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొత్త సంవత్సరంలో రైతులు, యువత, మహిళ, పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపుతామని, అభివృద్ధి పథాన రాష్ట్రం శరవేగంగా దూసుకువేళుతుందని ఆకాంక్షిస్తున్నాను

పదేళ్ల నిర్బందపు పాలన నుండి విముక్తి కావాలని, తమ బతుకుల్లో గొప్ప మార్పు రావాలని కోరుకున్న తెలంగాణ ప్రజలు ఇటీవల ఎన్నికల్లో ఆ దిశగా సుస్పష్టమైన తీర్పు ఇచ్చారు. వారి విజ్ఞతను నేను అభినందిస్తున్నాను. నా ప్రభుత్వంలో తెలంగాణ స్వేచ్ఛావాయువులను పీల్చుకుంటోంది. నియంతృత్వ పాలన, పోకడల నుండి తెలంగాణ విముక్తి పొందింది. నిర్బందాన్ని సహించబోమని విస్పష్టమైన ప్రజాతీర్పు ద్వారా చెప్పింది. ఈ తీర్పు పౌరహక్కులకు, ప్రజాస్వామ్య పాలనకు నాంది అయ్యింది. పాలకులకు, ప్రజలకు మధ్య ఉన్న ఇనుప కంచెలు తొలిగిపోయాయి. అడ్డుగోడలు, అద్దాల మేడలు పటాపంచలై.. ప్రజా ప్రభుత్వ ప్రస్థానం మొదలైందని చెప్పడానికి గర్విస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిగారు బాధ్యతలు స్వీకరించే సందర్భంలోనే ప్రభుత్వ దృక్పథం, పంథా ఎట్లా ఉండబోతోందన్నది విస్పష్టంగా ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులే తప్ప పాలకులు కాదని పెత్తందార్లు, అంతకంటే కాదని సుస్పష్టంగా చెప్పారు. దానికి తగ్గట్టుగానే మా పాలన అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో మొదలైందె ప్రజావాణి కార్యక్రమం. ఇది ప్రజల ప్రభుత్వం. మాది ప్రజా పాలన. ప్రజలు తమ ఆవేదనలు, బాధలు, కష్టాలు, సమస్యలు చెప్పుకునేందుకు ఎప్పుడు అందుబాటులో ఉండే పాలన తెలంగాణలో మొదలైంది. తెలంగాణలో ప్రతి పౌరుడు ఇది నా ప్రభుత్వం, ఇది సామాన్యుడి ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి నేడు కనిపిస్తోంది. మా పాలన దేశానికే ఆదర్శంగా మారబోతోంది.

యువకుల ప్రాణత్యాగాలు, విద్యార్థుల పోరాటాలు, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రమిది. ఎన్నికైన ప్రభుత్వాలు ఆ త్యాగాలను, ఆ పోరాటాలు దృష్టిలో పెట్టుకుని అత్యంత బాధ్యతగా మెలగాలన్నది మా ప్రభుత్వం ఆలోచన. అమరుల ఆశయాలు, విద్యార్థుల పోరాటాలు, పౌర సమాజపు ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని పాలన సాగించాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం.

తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ 2014లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రస్తుతం ఎన్నికైన ప్రభుత్వం ప్రజలందరికీ, పార్టీలకు, నాయకులకు, నాటి యుపీఏ ప్రభుత్వానికి, నాటి ప్రధాని డా॥ మన్మోహన్‌సింగ్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలకపాత్ర పోషించిన నాటి యుపిఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీగారికి 4 కోట్ల తెలంగాణ ప్రజల తరఫున నా ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఈ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో అమరవీరులకు మరొక్కసారి సభా వేదికగా నివాళి అర్పిస్తున్నాను.

ఎన్నికల సందర్భంగా తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని మాట ఇచ్చాం. నిర్బందాలు, నియంతృత్వ ధోరణులు ఉండబోవని చెప్పాం. ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారెంటాలు ప్రకటించాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీలు, చెప్పిన మాటకు కట్టుబడి హామీలకు చట్టబద్ధత కల్పించే ఫైలుపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు తొలి సంతకం చేయడం ఈ ప్రభుత్వ సంకల్పానికి, చిత్తశుద్ధికి నిదర్శనం. నా ప్రభుత్వం తొలి అడుగులోనే సంక్షోమానికి నాంది పలికింది. నా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంది.

హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, రెండు గ్యారెంటీలను బాధ్యతలు స్వీకరించిన 48 గంటలలోనే ప్రారంభించడం ప్రజా సంక్షేమం విషయంలో నా ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్నది నా ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని డిసెంబర్ 9న ప్రారంభించుకున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను. మహాలక్ష్మి పథకం కింద నా ప్రభుత్వం హామీ ఇచ్చిన మిగతా హామీలను త్వరలో ప్రారంభిస్తాం.

పేదలకు మెరుగైన వైద్య సేవ, వైద్య సదుపాయాల విషయంలో నా ప్రభుత్వం ఖచ్చితమైన ఆలోచనతో ఉంది. పేదవారు అన్న కారణంగా, డబ్బులు లేవన్న కారణంగా ఏ వ్యక్తి ప్రాణాలు పోగొట్టుకోకూడదు. ప్రజల ఆరోగ్య భద్రత అన్నది మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. అందుకే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని తిరిగి, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దాం. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని, పెరిగిన వైద్య ఖర్చులు, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృతపరిచి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా పథకాన్ని ప్రారంభించామని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఈ విధంగా రెండవ హామీ అమలును నా ప్రభుత్వం ప్రారంభించింది. ఇది పేదలు, మధ్య తరగతి ప్రజలకు గొప్ప ఊరటనిస్తుందని భావిస్తున్నాను.

ఎన్నికల సందర్భంగా మేం ప్రజలకు హామీ ఇచ్చిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ ఆరు గ్యారెంటీలను వచ్చే 100 రోజుల్లో అమలుకు కార్యచరణ తీసుకుంటాం. మానిఫెస్టో చెప్పిన ప్రతి హామీని మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సభ సాక్షిగా తెలంగాణ ప్రజలకు స్పష్టం చేస్తున్నాం. ప్రతి గ్యారెంటీ, ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం కార్యాచరణ మొదలు పెట్టింది. రైతుల కోసం ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్‌లో ప్రకటించిన యువ డిక్లరేషన్, చేవేళ్లలో ప్రకటించిన ఎస్సీ-ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నాం.

సాధ్యమైనంత త్వరలో అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారికి ఇచ్చిన మాట ప్రకారం కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలాన్ని, గౌరవ భృతిని అందజేస్తాం.

వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన, నిరంతర విద్యుత్ ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. డిక్లరేషన్‌లో ప్రకటించినట్టు ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం. రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుంది.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్టుగా ఆసైన్డ్, పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యాచరణ తీసుకుంటాం. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు నిర్మాణములో జరిగిన నాణ్యత లోపం, అవినీతి, అవకతవకలపై విచారణ జరిపిస్తామని మేం ప్రజలకు మాట ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకునే దిశగా కార్యాచరణ ఉంటుంది. కృష్ణానది జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. దక్షిణ తెలంగాణ వరప్రదాయని అయిన పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించాలన్నది మా సంకల్పం. ఆ ప్రాజెక్టు పూర్తి చేసే పాలమూరు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేయాలన్న సంకల్పం మా ప్రభుత్వం తీసుకుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన డా॥బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత- చేవేళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్ మరియు ఇతర జిల్లాలకు సాగునీరు ఇవ్వాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం.

యువతకు మేము ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతాం. మెగా డీఎస్సీ నిర్వహించి వచ్చే ఆరు నెలల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తాం. గత ప్రభుత్వంలో నిరుద్యోగ జీవితాలతో ఆడుకున్న టీఎస్సీఎస్సీ వ్యవస్థ ప్రక్షాళనకు ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణ మొదలు పెట్టిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటాం. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం అందించడానికి అవసరమైన కార్యాచరణ నా ప్రభుత్వం త్వరలో మొదలు పెట్టబోతోంది. ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద మరో లక్ష రూపాయలు అదనంగా పొందుతారు.

ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువ సమస్యలు భూ సంబంధితమైనవే రావడం మా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఎన్నికల సందర్భంగానే ధరణి పోర్టల్ స్థానంలో సమగ్ర భూ సమస్యల పరిష్కారం కోసం భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామీ ఇచ్చి ఉన్నాం. త్వరలో ఆ కార్యాచరణ మొదలువుతుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ల్యాండ్ కమిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించే కార్యక్రమం తీసుకుంటాం. భూ సంస్కరణలలో భాగంగా గతంలో ప్రభుత్వాలు పేదలకు పంచిన 25 లక్షల ఎకరాల భూమిపై పేదలకు పూర్తిస్థాయి భూహక్కులను కల్పిస్తాం.

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో అత్యంత కఠిన వైఖరి తీసుకోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. డ్రగ్స్ భూతాన్ని రాష్ట్ర పోలిమేరలు దాటే వరకు తరిమి కొట్టాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉంది. గ్రే హౌండ్స్, అక్టోస్ మాదిరిగా టియన్ యన్ఏబి (తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో)కు పూర్తిస్థాయి డైరెక్టర్‌ను నియమించాం. డ్రగ్స్ మాఫియాను నియంత్రించడం కాదు సమూలంగా నిర్మూలించే దిశగా మా ప్రభుత్వ కార్యాచరణ మొదలైంది. తెలంగాణలో ఎక్కడా డ్రగ్స్, మత్తు పదార్థం అన్న మాట వినబడటానికి వీలు లేదు. యువత భవిష్యత్‌కు సంబంధించిన ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. ఎంతటి ఒత్తిళ్లు వచ్చినా డ్రగ్స్ విషయంలో దోషులను వదిలేది లేదన్న విషయాన్ని సభా వేదికగా మరోసారి స్పష్టం చేస్తున్నాం.

తెలంగాణకు హైదరాబాద్ పాలన కేంద్రంగానే కాదు పేదవర్గాల అభ్యున్నతికి అవసరమైన ఆర్థిక వనరులను అందించే గుండెకాయ వంటిది. హైదరాబాద్‌కు ఈ ఆర్థిక శక్తిని ఇచ్చింది గత కాంగ్రెస్ ప్రభుత్వాలే. ఐటీ మొదలు మెట్రో వరకు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఓఆర్ఆర్ వరకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన ఐటీఐఆర్ ప్రాజెక్టు కార్యచరణలోకి వచ్చి ఉండి ఉంటే హైదరాబాద్ ముఖచిత్రం మరింతగా మారిపోయి ఉండేది. తాజాగా మా ప్రభుత్వం ఆ వైఫల్యాన్ని తిరిగి తీసుకువచ్చే దిశగా ఆలోచన చేస్తోంది.

మూసీ ప్రక్షాళనతో పాటు మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధికల్పనా జోన్‌గా మార్చే కార్యాచరణ మొదలు పెట్టాం. నగరాన్ని అన్ని దిశలా అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. తెలంగాణలో అభివృద్ధి వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా మా ప్రభుత్వం భావిస్తోంది. ఔటర్ లోపల ఉన్న హైదరాబాద్ నగరం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు ఉన్న మధ్య ఉన్న ప్రాంతం ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ఉన్న భాగాన్ని మరో ప్రాంతంగా నిర్ధారించి దానికి తగ్గట్టుగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని మా ప్రభుత్వ ఆలోచన.

గత ప్రభుత్వ నిర్వాకంతో విద్యుత్ వ్యవస్థలు రూ.81,516 కోట్ల అప్పుల్లో కూరుకుపోయాయి. అదే విధంగా రూ.50, 275 కోట్ల మేర నష్టాల్లో ఉన్నాయి. అదే విధంగా పౌర సరఫరాల కార్పొరేషన్ రూ.56 వేల కోట్ల అప్పులు, నష్టాలు 11 వేల కోట్లకు చేరాయి. ఇలా ప్రతి శాఖను అప్పుల కుప్పగా మార్చేశారు. కార్పొరేషన్ పేరుతో విచ్చలవిడిగా రుణాలు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల మయం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేశారు. ఆర్థిక క్రమశిక్షణ అన్నదే లేకుండా చేశారు. మా ప్రభుత్వం గాడితప్పిన ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెట్టింది. త్వరలో శాఖల వారిగా శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచబోతున్నాం. అత్యంత పారదర్శక పాలన ఇస్తామన్న హామీలో భాగంగా ఈ పని చేయబోతున్నాం.

దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడం నా ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సవాల్. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో ఎక్కడ దుబారా జరిగిందో ఎక్కడెక్కడ దుర్వినియోగం జరిగిందో కనిపెట్టే పనిలో ఉన్నాం. ప్రజలపై భారం మోపకుండానే ఆర్థిక క్రమశిక్షణ తెచ్చి సంక్షేమ పాలన అందించాలన్నది మా ప్రభుత్వం లక్ష్యం.

గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రంలో చాలా వ్యవస్థలు విధ్వంసానికి గురయ్యాయి. ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాల్సిన వ్యవస్థలు, సంస్థలు వ్యక్తుల కోసం పనిచేసే పరిస్థితికి దిగజారడం బాధాకరం. వ్యక్తి ఆరాధన కోసం వ్యవస్థలు దిగజారడం ప్రజాస్వామ్యానికి శోభనివ్వదు. ఈ పరిస్థితిని మార్చాలని మా ప్రభుత్వం సంకల్పించింది. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల్లో విలువలు పునరుద్ధరిస్తాం. ప్రతిపక్షాల నుండి నిర్మాణాత్మక సూచనలు తీసుకోవడంలో మాకు ఎలాంటి భేషజాలు ఉండవు. అభివృద్ధి విషయంలో మా ప్రభుత్వానికి వివక్ష ఉండబోదు. ఏ పార్టీ ఎమ్మెల్యేలైనా నా ప్రభుత్వం నుండి వాళ్లే నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు పొందవచ్చు. పాలనలో పారదర్శకత తీసుకువస్తాం. సచివాలయం అన్నది అలంకార ప్రాయంగా ఎంత మాత్రం ఉండబోదు. రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించుకుంటాం. ఇది రాచరికం కాదు ప్రజాస్వామ్యం అన్న విశ్వాసాన్ని ప్రజలకు కల్పిస్తాం.

అణచివేత, వివక్షకు గురైన ప్రతి వర్గానికి మా ప్రబుత్వంలో న్యాయం జరుగుతుంది. వారికి అండగా ప్రభుత్వం ఉంటుంది. రైతులు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ, యువత, అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులు ఇలా ప్రతీ వర్గాన్ని పరిగణనలోకి తీసుకుని సంక్షేమం, అభివృద్ధి కార్యాచరణ ఉంటుంది. యువత జాబ్ క్యాలెండర్ విషయంలో చెప్పిన మాట ప్రకారం కార్యాచరణ ఉంటుంది.గ్రామీణాభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం కేవలం ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చింది. రాష్ట్రంలో స్థానిక ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా చేసింది. చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా వారిని అప్పుల పాలు చేసి నానా అగచాట్లు పడేలా చేసింది.

కొందరు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి కూడా మనం చూశాం. ఆ పరిస్థితులను చక్కదిద్ది ప్రతి గ్రామం యూనిట్‌గా గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక తీసుకుని మా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. రైతు బాగుంటే ఊరు బాగుంటుంది. రైతు చేతిలో నాలుగు రూపా యలు ఉంటే ఊరి ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. గ్రామాల అభివృద్ధి, ఆర్థిక వికాసంలో రైతే మూలం. ఆ రైతును బలోపేతం చేయడం ద్వారా పల్లెలు కళకళలాడేలా చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యం. స్థానిక ప్రజాప్రతినిధులకు మా ప్రభుత్వంలో గౌరవం దక్కుతుంది.

రాజ్యాంగ నిర్మాత డా॥బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి ప్రకారం-

"ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వ పాలనా రూపం మాత్రమే కాదు,
వాస్తవానికి అది తోటి మానవుల పట్ల
గౌరవాదరాలతో కూడిన ఒక వైఖరి".

మా ప్రభుత్వం మాటల కంటే చేతలను ఎక్కువగా నమ్ముకుంది. భవిష్యత్‌లో ఆ మార్పు మీరు చూస్తారు.

ఈ సందర్భంగా ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోదుడు స్వర్గీయ శ్రీ దాశరథిగారు చెప్పినట్లుగా

"ఆ చల్లని సముద్ర గర్భం..
దాచిన బడబానలమెంతో..
ఆ నల్లని ఆకాశంలో..
కానకాని భాస్కురులెందరో.." పలుకులతో నా ప్రసంగాన్ని ముగిస్తూ, తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులకు, గుర్తింపబడని పోరాట యోధులకు అంజలి ఘటిస్తూ, తెలంగాణ సంపూర్ణ అభివృద్ధికి మనమందరం అంకతమవుదాం.

బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మార్గాని సుశీల

రాజమహేంద్రవరం డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); వైఎస్సార్ సీపీ అను బంధ విభాగాల కమిటీలను ప్రకటించింది. ఇందులో రాజమహేంద్రవరం కు చెందిన మార్గాని సుశీల బీసీ సెల్ రాష్ట్ర జాయిం ట్ సెక్రటరీగా నియమితులైనారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆమోదంతో పార్టీ కేంద్ర కార్యాలయం ఈ నియామ కాలను ప్రకటించింది. రైతు విభాగం జోనల్(3) ఇన్చార్జిగా బూరుగుపల్లి సుబ్బారావు, వాణిజ్య విభాగం కార్యదర్శిగా వారణాసి వీర వెంకట మాణిక్య శ్రీనివాస గుప్తా, జాయింట్ సెక్రటరీలుగా పెనుగొండ కృష్ణమోహన్, బొండాడ చంద్రశేఖర్, చేనేత కమిటీ జోనల్(3) ఇన్చార్జిగా పెనుగొండ శ్రీని వాసరావు, సెక్రటరీ లుగా ఉయ్యూరి వీర్రాజు, పప్పు సింహాచలం నియమితులయ్యారు.

'ప్రభుత్వ విప్' గా డాక్టర్ రాంచంద్రు నాయక్ నియామకం

డోర్నకల్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర శాసనసభ 'ప్రభుత్వ విప్' గా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులనిచ్చారు. డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ ఉన్నత విద్యావంతుడు. ఉస్మానియా మెడికల్ కళాశాల నుండి ఎంబిబిఎస్, ఎం.ఎస్. లను పూర్తి చేసారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలను అందించారు. ఒకవైపు విద్యా, వైద్య, సామాజిక రంగాల్లో సేవలను అందిస్తూనే మరోవైపు క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2018 ఎన్నికల్లో డాక్టర్ నాయక్ డోర్నకల్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెడ్యానాయక్ పై పోటీ చేసి ఓటమి చెందారు. ఇటీవల 2023 లో జరిగిన ఎన్నికల్లో డాక్టర్ రాంచంద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డోర్నకల్ నుడే మళ్లీ పోటీ చేసి అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రెడ్యానాయక్ ను 53,131 ఓట్ల భారీ మెజార్టీతో ఓడించారు.తనపై విశ్వాసముంచి 'ప్రభుత్వ విప్' గా నియమించినందుకు పార్టీ అధినేత్రి సోనియా గాంధి, అగ్రనేతలైన రాహూల్ గాంధి, ప్రియాంక గాంధి, ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి లకు డాక్టర్ రాంచంద్రు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

అల్ఫోర్స్‌లో మహా రుద్రసహిత సహస్ర చండీ మహాయాగం

కరీంనగర్, డిసెంబర్ 15:(నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సహస్ర చండీ మహాయాగాన్ని రుత్వికులచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి పూజ, ఆరాధన సత్ఫలితాలు ఇస్తాయని, సమాజంలో శాంతి, ప్రేమ ఆప్యాయతలు వెల్లి విరుస్తాయని, తద్వారా సమాజం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ప్రతీ ఏడాది అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చండీమాతను చాలా గొప్పగా ఆరాధిస్తామని, ఈ ఏడాది డిసెంబర్ 18 నుండి 22 వరకు దేశరాజుపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థలో 100 మంది రుత్వికులచే వైభవోపేతంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. యాగం నిర్వహించడానికై అన్ని సన్నాహాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. అమ్మ వారిని పూజించడం వలన సకల శుభాలు పొందుతామని, విజయం సాధించడంలో పై చేయి సాధిస్తామని చెప్పారు. ఈ యాగాన్ని చాలా గొప్పగా వేద బ్రాహ్మణుల మార్గదర్శకంలో అపురూపంగా నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. అమ్మవారిని వివిధ నామాలతో పఠించిన వారికి ఆయురారోగ్యాలతో పాటు అష్టశ్వర్యాలు పొందుతారని చెప్పారు. ప్రతి ఒక్కరు చండీమాతను ఆరాధించడం ఒక అలువాటుగా చేసుకోవాలని, పూజా కార్యాక్రమాలను చేపట్టి మన జీవితాన్ని సార్థకం చేసుకొని ఆదర్శంగా నిలువాలని సూచించారు.

ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు, సాయంకాలం 4 గంటల నుండి 9 గంటల వరకు వైభవోపేతంగా వివిధ వైధిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడునని చెప్పారు. ప్రత్యేకంగా 19వ తేది సాయంత్రం శ్రీ శివపార్వతుల కళ్యాణమహోత్సవం, 20వ తేదీన సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణమహోత్సవం, 22వ తేదీన మహాపూర్ణాహుతి చాలా విశేషంగా వేధఘోష మధ్య నిర్వహించబడునని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంటలకు అమ్మవారి తీర్థప్రసాదాల మహాప్రసాదం (భోజనం) వితరణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాలలో భక్తులందరు పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు బ్రాంచీల ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ సభ్యత్వాలు

-ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణకు సన్మానం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 15:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాటికొండ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూర బిక్షపతి, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనీధుగుల శ్రీనివాస్, ఉప్పల చంద్రం, పప్పుల శ్రీకాంత్, బండారు సత్యనారాయణ, గందె చంద్రంలు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సభ్యత్వాలు తీసుకొని, వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ న